నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
## కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల
గురువారం 13 జూన్ 2024 11పేజీలు






# జూన్ వచ్చిదంటే..
# భయం.. భయం..

- ప్రైవేట్ ఫీ"జులుం"తో తల్లిదండ్రులకు వణుకు
- రైతు పరిస్థితి మరింత దయనీయం
- పెరిగిన ఫీజుల భారంతో తల్లిదండ్రుల్లో గుబులు
- దోపిడీ మొదలు పెట్టిన కార్పొరేట్, ప్రైవేట్ విద్యా సంస్థలు

2 లో

సూర్య కాల్వ శ్రీరాంపూర్

జూన్ నెల తీవ్రమైన ఎండ వేడిని దాటి వర్షపు చినుకులతో వాతావరణం చల్లబడి అందరికీ హాయ్.. నిచ్చే నెల.. అయితే సామాన్య, మధ్యతరగతి తల్లిదండ్రులకు పిల్లల చదువుల ఫీజుల మోత, వానకాలం పంటల పెట్టుబడులు, ఇతర ఖర్చులతో తాత్కాలిక జ్వరంతో వణుకు పుట్టే పరిస్థితి ఏర్పడుతుంది. విద్యా సంవత్సరం ప్రారంభమయ్యేది జూన్ నెలలోనే. ఈ నెలలోనే మామూలు ఖర్చులతోపాటు అదనంగా పిల్లల ఫీజులు, ఇతర ఖర్చులు, పల్లె ప్రాంతాల్లో వ్యవసాయ పెట్టుబడుల ఖర్చులతో సామాన్య కుటుంబాలు నలిగిపోతుంటాయి.




## ప్రైవేటు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

- పాఠశాలల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా
- పాఠ్యపుస్తకాలు, స్కూలు యూనిఫామ్ పంపిణీ
- ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

2 లో



## పెద్దమ్మ స్టేజి అటవీ ప్రాంతంలో
## ఘోర రోడ్డు ప్రమాదం..!

సూర్య గంభీరావుపేట

- డీసీఎం వ్యాన్ బైక్ ఢీ ఇద్దరు యువకుల దుర్మరణం...
- మూల మలుపు వద్ద ఓవర్ స్పీడే కారణమా..?
- మృతులు కామారెడ్డి జిల్లా మల్లుపల్లె వాసులుగా గుర్తింపు..
- శోకసముద్రంలో కుటుంబీకులు....

2 లో




## వలస కార్మికుల పిల్లలను
## తప్పనిసరిగా పాఠశాలల్లో చేర్పించాలి

సూర్య పెద్దపల్లి ప్రతినిధి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- పని ప్రదేశాల్లో వలస కార్మికులకు కనీస వసతుల కల్పన

2 లో



# బడులే.... పిల్లల భవిష్యత్తుకు బాటలు

**– ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**

**సూర్య హుజురాబాద్**

నేటి బాలలే రేపటి పౌరులు అని, వారిని పరిపూర్ణ వ్యక్తులుగా, గొప్ప వారిగా తయారు చేసేవి, వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసేవి బడులని హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. బుధవారం హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో ఆయన పాఠ్యపుస్తకాలు, యూనిఫాములను పిల్లలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలు తమ తల్లిదండ్రుల ఆశలను, ఆశయాలను గుర్తెరిగి మంచిగా చదువుకొని గొప్పవారు కావాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మన దేశ మాజీ ప్రధాని, భారతరత్న పీవీ నరసింహారావు సైతం చదువుకున్నారని, ఇక్కడ చదివిన అనేక మంది ఇంజనీర్లు, డాక్టర్లు, గొప్ప గొప్ప మేధావులు అయ్యారని అన్నారు.



ఉపాధ్యాయుల సలహాలు, సూచనలు చక్కగా పాటించి మంచి మార్కులు సాధించడమే కాకుండా మంచి భవిష్యత్తు పొందాలని ఆయన ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని ఎంతో మంది గొప్ప నాయకులతో పాటు మంచి వృత్తిలో కొనసాగుతున్నారని అన్నారు. ఈ సంవత్సరం 10వ తరగతిలో హుజురాబాద్ ప్రభుత్వ పాఠశాల 93 శాతం ఉత్తీర్ణత సాధించి నందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులతో పాటు ఉపాధ్యాయులను అభినందించారు. వచ్చే ఏడాది వందకు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని ఉపాధ్యాయులను కోరారు. చదువుతో పాటు ఆటల్లో కూడా రాణించాలని అన్నారు. ప్రభుత్వం విద్యార్థుల కోసం మధ్యాహ్న భోజనంతో పాటు పుస్తకాలు, యూనిఫార్మ్ కూడా అందిస్తుందన్నారు. ఆటలాడుకోవడానికి ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలోని మైదానాన్ని కూడా అద్భుతంగా తీర్చిదిద్దుతున్నామని, దాని విద్యార్థులు సక్రమంగా ఉపయోగించుకొని ఆటల్లో దేశం గర్వించే విధంగా రాణించాలన్నారు. విద్యార్థులకు పాఠశాలలో ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి తప్పక కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక, ఎంపీపీ ఇరుమల్ల రాణి , తహశీల్దార్ విజయ్ కుమార్, ఎంపీడీఓ సునీత, మండల విద్యాధికారి కేతిరి వెంకట నరసింహా రెడ్డి, కౌన్సిలర్లు తాళ్లపల్లి శ్రీనివాస్, ముత్యం రాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి గత ఏడాది పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను సత్కరించారు.

## ఫ్లయాష్ అంశంలో మంత్రి పొన్నం పై వస్తున్న ఆరోపణల కు సమాధానం చెప్పాలి

**– బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ఫ్లయస్ రవాణా అంశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పై వస్తున్న ఆరోపణలకు సమాధానం చెప్పాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం కరీంనగర్లో ఆయన మాట్లాడుతూ ఫ్లయస్ అంశంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి , మంత్రి పొన్నం ప్రభాకర్ మధ్య కమిషన్ల కొట్లాట నడుస్తుందని ఆయన ఆరోపించారు.. హుజరాబాద్ మీదుగా జరుగుతున్న ఫ్లయాస్ రవాణా విషయంలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ మధ్య కమిషన్ల మధ్య అవగాహన కుదరకపోవడంతోనే పరస్పరం ఆరోపణలు చేసుకుంటున్నారనే విమర్శలు బహిరంగానే వినిపిస్తున్నాయన్నారు. ఫ్లయష్ లో అక్రమ తరలింపులు ఏమైనా ఉన్నాయా.? నియమ నిబంధనల ప్రకారమే ఇతర ప్రాంతాలకు విక్రయిస్తున్నారో సమాధానం చెప్పాల్సిన అవసరం సంబంధిత అధికార యంత్రాంగంపై ఉందన్నారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ అనుచరులు, కాంగ్రెస్ నేతల వ్యాఖ్యలు చూస్తుంటే కమిషన్ల కోసమే రాజకీయ డ్రామాలాడుతున్నట్టు స్పష్టంగా అర్థం అవుతుందన్నారు. ఫ్లయస్ రవాణా విషయంలో ట్రాన్స్ పోర్ట్ అధికారుల పై వస్తున్న ఆరోపణలపై కూడా విచారణ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఫ్లయాష్ రవాణా అంశంలో కమిషన్ల దందాపై వాస్తవ విషయాలను నిగ్గు తేల్చాల్సిన అవసరం ఉందని, దీనిపై సమగ్ర విచారణ చేపట్టాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

## సంఘాభివృద్ధికి కృషి చేస్తా

**– విండో చైర్మన్ భాస్కర్**

**సూర్య వీణవంక**



పాలకవర్గ సహకారంతో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాభివృద్ధికి కృషి చేస్తానని విండో చైర్మన్ మావురపు భాస్కర్ రెడ్డి అన్నారు. బుధవారం వీణవంక మండల కేంద్రంలోని సొసైటీ కార్యాలయ ఆవరణలో చైర్మన్ అధ్యక్షతన అర్ధ వార్షిక నివేదిక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కార్య నిర్వహణధికారి ప్రకాష్ రెడ్డి నివేదిక చదివారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ గతంలో కోటి 80 లక్షలతో ఉన్న సంఘాన్ని 7 కోట్ల పై చిలుకు లాభాల బాటలో తీసుకొని వచ్చామన్నారు. కాంగ్రెస్ నేతలు గంగాడి రాజిరెడ్డి, సాహెబ్ హుస్సేన్, మాజీ సర్పంచ్ లకోట రాజవీరు లు గతంలో 4 వేల గన్ని సంచుల అవకతవకలు, 400 వందల పరదాల జడేదని పాలక వర్గాన్ని నిలదీశారు. దీంతో స్పందించిన చైర్మన్ తో పాటు పాలకవర్గం గన్ని సంచుల కట్టలలోనే సంచులు వస్తున్నాయని వీటిపై జిల్లా మేనేజర్ కు ఫిర్యాదు చేయగా, ఇది రాష్ట్రవ్యాప్త సమస్య అని చెప్పడంతో శాంతించారు. దీంతో సభ సజావుగా ముగిసింది. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు కట్కూరి మధుసూదన్ రెడ్డి, మడుగురి సమ్మి రెడ్డి, తిరుమల్, శ్యామ్ సుందర్ రెడ్డి, రాంపల్లి రాములు, శ్రీనివాస్ రెడ్డి, రవీందర్, గెల్లు మల్లయ్య తో రైతులు పాల్గొన్నారు.

## ఫుడ్ ఇన్స్పెక్టర్ ఆకస్మిక తనిఖీలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ పట్టణంలో గుట్కా అమ్ముతున్నారనే సమాచారం మేరకు సిక్ వాడి, గంజ్, బోయవాడ నుండి భగత్ సింగ్ విగ్రహం వైపు వెళ్లే మార్గంలో ఉన్న కిరణా షాపులు, జనరల్ స్టోర్స్ లలో ఫుడ్ ఇన్స్పెక్టర్ సునీత ఆకస్మిక తనిఖీలు నిర్వహించి ఎవరైనా నిషేధిత గుట్కా అమ్మితే వారి పైన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అదే ప్రాంతంలో ఉన్న కన్ఫెక్షనరీ లలో కూడా తనిఖీలు నిర్వహించి శాంపిల్స్ సేకరించి ల్యాబ్ కి పంపించడం జరిగింది. కాలం చెల్లిన ఆహార పదార్థాలు విక్రయిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

## ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి

**– బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎన్నం ప్రకాష్ డిమాండ్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని బీసీ సంఘాలు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశ ముఖ్యఅతిథిగా బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎన్నం ప్రకాష్ ప్రభుత్వాన్ని కోరారు. విద్యా సంవత్సరం పూర్తి అయిన ఫీజు రీయింబర్స్ మెంట్ అందలేదని అన్నారు. 2022 సంవత్సరం నుండి ఇప్పటి వరకు జిల్లా బీసీ సంక్షేమ శాఖ లోనే 114కోట్ల రూపాయల బకాయిలు పేరుకు పోయాయని తెలిపారు. దీనితో విద్యార్థులు మరియు కళాశాల యాజమాన్యాలు ఆందోళన పడుతున్నారని అన్నారు. కళాశాల యాజమాన్యాలు ఫీజులు చెల్లించాలని విద్యార్థులపై ఒత్తిడి చేస్తున్నారని తెలిపారు. గత మూడు సంవత్సరముల నుండి స్కాలర్షిప్ మరియు ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేయకపోవడం బాధారమైన విషయమని అన్నారు. తక్షణమే ఫీజు బకాయిలు విడుదల చేసి విద్యార్థులను, కళాశాల యాజమాన్యాలను ఆదుకోవాలని కోరారు. అలాగే బీసీ గురుకులాల్లో మరియు బీసీ సంక్షేమ వసతి గృహాల్లో తగినంత సిబ్బందిని నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయని పక్షంలో బీసీ సంక్షేమ, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో పెద్దయెత్తున కలెక్టర్ కార్యాలం ముట్టడి కార్యక్రమాన్ని చేపడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్ర్యమంలో జిల్లా అధ్యక్షుడు నాగుల కనుకయ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్లు రాజు, ప్రధానకార్యదర్శి దొగ్గలి శ్రీధర్, బీసీ యువజన వర్కింగ్ ప్రెసిడెంట్ మదాసు సంజీవ్, బీసీ విద్యార్థి సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు నారోజు రాకేష్ చారి, తాల్లపెల్లి మహేష్ గౌడ్, గోపతి రాజేష్ తదితరులు పాల్గొన్నారు

## నీట్ పరీక్ష అవకతవకలపై సీబీఐ చేత విచారణ చేపట్టాలి

**– ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మచ్చ రమేష్**

**కరీంనగర్ టౌన్**



దేశవ్యాప్తంగా ప్రభుత్వ మెడికల్ కళాశాలలో చదవడానికి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించిన నీట్ పరీక్ష ఫలితాలపై అనేక అనుమానాలు వెలువడుతున్న తరుణంలో పరీక్ష నిర్వహించిన తీరుపై కేంద్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించాలని, అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) కరీంనగర్ జిల్లా సమితి ఆధ్వర్యంలో ప్లకార్డులతో నిరసన చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మచ్చ రమేష్ మాట్లాడుతూ.. మే 5న పరీక్షను నిర్వహించడం జరిగింది. దాదాపు దేశవ్యాప్తంగా 24 లక్షల మంది విద్యార్థులు పరీక్షను రాశారు. ప్రకటించిన ఫలితాల్లో అనేక అవకతవకలు జరిగాయని విద్యార్థులు, విద్యార్థి తల్లిదండ్రులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. వారి అనుమానాలకు సజీవ సాక్ష్యం ఆరుగురు విద్యార్థులకు 720 మార్కులకు 720 మార్కులు రావడం మరల వారి యొక్క పరీక్ష కేంద్రం ఒకటే కావడం వలన వారి అనుమానాలకు బలాన్నిస్తుంది. కావున తక్షణమే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసిన ఫలితాలపై కేంద్ర ప్రభుత్వం స్పందించి పరీక్ష రాసిన మెడికల్ విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. అదేవిధంగా రాష్ట్రాల స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసే నీట్ పరీక్షను రద్దు చేయాలనీ దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రులు కేంద్ర ప్రభుత్వానికి చెప్పిన కూడా వారి మాటని పెడచెవిన పెట్టి, నిర్లక్ష్యం చేయడం ద్వారా వేలాది మంది ప్రతిభగల విద్యార్థులు మెడికల్ విద్యకు దూరమవుతున్నారు. ప్రస్తుత విద్యాసంవత్సరం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసిన ఫలితాలపై, పేపర్ లీకేజీలపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జిచేతవిచారణ జరిపించాలని రమేష్ డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు పొన్నం భాస్కర్ హరీష్ నవీన్ లావణ్య మమత వనిత సుమలతరాలు పాల్గొన్నారు

## న్యాయ విజ్ఞాన సదస్సు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ప్రపంచ బాల కార్మికుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కె.వెంకటేష్ ఆధ్వర్యంలో ముగ్ధంపూర్ గ్రామ శివారులోని వెంగమాంబ బ్రిక్స్ (విబిసి) ఇటుక బట్టీల కర్మాగారంలో న్యాయవిజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఇట్టి న్యాయ విజ్ఞాన సదస్సులో ఇటుక బట్టీలో పనిచేస్తున్న కార్మికుల యొక్క పిల్లలకి చక్కనైన విద్యాభ్యాసం కోసం యాజమాన్యం శ్రద్ధ వహించాలని వారు చదువుకుంటున్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని కోరారు. కార్మికులతో ముచ్చటిస్తూ వారి పిల్లల యొక్క భవిష్యత్తును సక్రమమైన మార్గంలో నడిపించడానికి తల్లి దండ్రులుగా వారు చేయవలసిన బాధ్యతలను గుర్తు చేశారు. అలాగే కార్మికులు ఘుట్కాలు, గంజాయి వాటికి అలవాటు కావద్దని యాజమాన్యంతో ఎలాంటి సమస్యలు ఉన్నా కూడా తన దృష్టికి తీసుకురావాలని కోరారు. పిల్లలకి మంచి విద్యాభ్యా సము కోసం చర్యలు తీసుకోవాలని యాజమాన్యాన్ని హెచ్చరించారు. ఇట్టి కార్యక్రమంలో లీగల్ ఏడ్ డిఫెన్స్ కౌన్సిల్ తణుకు మహేష్ , ఇటుక బట్టిల యాజమాన్యం, కార్మికులు పాల్గొన్నారు.

## బాల కార్మిక వ్యవస్థను నిర్మూలిద్దాం

**– కలెక్టర్ నుంచి అవగాహన ర్యాలీ**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ప్రపంచ బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని కార్మిక శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ సంయుక్తంగా బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు బుధవారం ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ కలెక్టరేట్ నుంచి గీతా భవన్ చౌరస్తా వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థను అందరం కలిసి నిర్మూలిద్దామని పేర్కొన్నారు. బాల కార్మికులు లేని జిల్లాగా మార్చుదామని పిలుపునిచ్చారు. బాల కార్మికులు కనిపిస్తే 1098 ఉచిత నెంబర్ కు ఫోన్ చేయాలని కోరారు. బాలలు బడిలో ఉండాలని, పనిలో పెట్టుకుంటే నిర్వాహకులపై చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బాలల సంక్షేమ సమితి చైర్ పర్సన్ ధనలక్ష్మి, సభ్యులు రెండ్ల కళింగ శేఖర్, లేబర్ కమిషనర్ శ్యామల్, ఇన్చార్జి జిల్లా సంక్షేమ అధికారి సబిత, డీసీపీఓ శాంత, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 జిల్లా కోఆర్డినేటర్ సంపత్, పోలీసు, విద్యాశాఖ, కార్మిక, మహిళా శిశు సంక్షేమ శాఖ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

### ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట

# విద్యార్థులకు ఉచితంగా యూనిఫాం, పాఠ్య పుస్తకాలు పంపిణీ

**- పాల్గొన్న ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి: 01**

కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా యూనిఫాం, పాఠ్య పుస్తకాలు అందిస్తున్నామని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. బుధవారం రోజున పెగడపల్లి మండల కేంద్రంలో విద్యార్థులకు ఉచిత పాఠ్య, యూనిఫాం లను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా ఒక్క రోజే 62730 యునిఫామ్స్ , 40 వేల పాఠ్య పుస్తకాలు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ఉన్నత విద్య సంస్థల ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. తనవంతు సహకారం అందించేందుకు సిద్దంగా ఉన్నట్లు ఆయన తెలిపారు. క్వాలిఫైడ్ టీచర్స్ ఉన్నారని తెలిపారు. పేగడపల్లి మండలానికి సాగు, త్రాగు నీరు అందించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా మాట్లాడుతూ, స్థానిక స్వయం సహాయక బృందాల తో విద్యార్థులకు యూనిఫాం లు కుట్టించడం జరుగుతున్నదని తెలిపారు. 591 పాఠశాలల్లో రు.43.50 కోట్లతో అమ్మ ఆదర్శ కమిటీల నేతృత్వంలో పనులు చేపట్టి పూర్తి అవుతున్నాయని తెలిపారు. వందకు వంద శాతం 10/10 సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. ప్రతీ రోజూ రాష్ట్ర గీతం పాడించాలనీ, అందులో ఉన్న అర్థం తెలియజేయాలని ఉపాధ్యాయులకు తెలిపారు. అనంతరం విద్యార్థులకు యూనిఫాం, పాఠ్య, నోటు పుస్తకాలు పంపిణీ చేసారు. ఈ కార్య క్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు.





## మౌళిక వసతుల కల్పనే ధ్యేయంగా అధికారులు పని చేయాలి

**- జగిత్యాల అర్బన్ ఎంపీపీ లక్ష్మి**

**సూర్య జగిత్యాల**



గ్రామాల్లో మౌళిక వసతుల కల్పనే ధ్యేయంగా అధికారులు పని చేయాలని జగిత్యాల అర్బన్ ఎంపీపీ లక్ష్మి అన్నారు. బుధవారం జగిత్యాల ఎంపిడివో కార్యాలయంలో ఎంపిపి లక్ష్మి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్షాకాలంలో సీజనల్ వ్యాదులు ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. పారిశుద్యాన్ని పటిష్టంగా అమలు చేయాలన్నారు. పలువురు సభ్యులు గ్రామాల్లోని సమస్యలను ప్రస్తావించగా సంబంధిత అధికారులు వాటిని పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ అధికారి రాజ్ కుమార్, ఎంపీడీఓ విజయలక్ష్మి, జడ్పీటీసీ మహేష్, ఎంపీవో సలీం, ఏ ఇ సుందర్, అర్బన్ డిటి తిరుపతి, ఏపీఎం గంగాధర్, ఎంఈవో గాయత్రీ, టిఏ దయాకర్, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు

## అక్రమంగా మట్టి తరలిస్తున్న జేసిబి, ట్రాక్టర్లను పట్టుకున్న ఎస్సై సందీప్

**సూర్య కొడిమ్యాల**

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం లోని చెప్యాల గ్రామం లో వేములవాడ జగిత్యాల ప్రధాన రహదారి పక్కన ఉన్న ఎర్రకుంట చెరువు లొ ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు లేకుండా మట్టి తవ్వి ట్రాక్టర్ల ద్వారా అక్రమంగా మట్టి తరలిస్తున్నారని సమచారం తొ బుధవారం రోజు కొడిమ్యాల ఎస్సై సందీప్ ఆధ్వర్యం లో వారి సిబ్బంది ఒక జేసిబి, నాలుగు ట్రాక్టర్లను పట్టుకుని పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సంధర్భంగా ఎస్సై సందీప్ మాట్లాడుతూ చెప్యాల గ్రామం లో అక్రమంగా మట్టి తరలిస్తున్న జేసిబి, ట్రాక్టర్లను పట్టుకుని పోలీస్ స్టేషన్ కు తరలించామని కేసు నమోదు చేస్తామని తెలిపారు.ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు లేకుండా మట్టి తవ్వకాలు, అక్రమ ఇసుక రవాణాలు చేయటం అనేది చట్టరీత్య నేరం అని అలాంటి వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మట్టి తవ్వకాలకు, ఇసుక రవాణాలకు ప్రభుత్వం నుండి అనుమతులు తప్పకుండా తీసుకోవాలని సూచించారు. గ్రామం లో గత మూడు రోజులుగా ఎలాంటి అనుమతులు లేకుండా మట్టి తవ్వకాలు జరుగుతున్నాయి అని గ్రామస్తులు స్తానిక ప్రజలు తెలిపారు.



## ఫోటో గ్రాఫర్ పై దాడి చేసిన వ్యక్తి నీ శిక్షించాలి.

**సూర్య,రాయికల్**



రాయికల్ మండల విగ్నేశ్వర ఫోటో,వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆ సంఘ నాయకులు మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా నారాయణపూర్ కు చెందిన ఫోటోగ్రాఫర్ లింగస్వామి,పుట్టపాక గ్రామంలో సారీ షేర్మని ఫంక్షన్ కి ఫోటోలు తీయడానికి వెళ్ళినప్పుడు,అదే గ్రామానికి ఫంక్షన్కు వచ్చినవారు తమ మొబైల్ ఫోన్ ఇచ్చి ఫోటో తీయమన్నారు.వారి మొబైల్ తో ఫోటో తీయలేదని లింగస్వామి ఫోటోగ్రాఫర్ పై దాడి చేయడం జరిగిందని,దాడిని ఖండిస్తూ బస్టాండ్ నుండి గాంధీ బొమ్మ,శివాజీ బొమ్మ మీదుగా ఫోటోగ్రాఫర్ లు ర్యాలీ నిర్వహించారు. ఫోటోగ్రాఫర్ పై దాడి చేసిన వారిని వెంటనే శిక్షించాలని,సెల్ ఫోన్ లో ఫోటో తీసుడు మా పని కాదని ఫోటోగ్రాఫర్ ఐక్యత వర్ధిల్లాలి అంటూ నినాదం చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తాళ్ల సురేష్,కోశాధికారి రాజేందర్,ఉపాధ్యక్షుడు శేఖర్,జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ మరియు కార్యవర్గ సభ్యులు నిరసన వ్యక్తం చేశారు.

## బడిబాటలో భాగంగా చిన్నారులకు అక్షరాభ్యాసం

**సూర్య జగిత్యాల**



సారంగాపూర్ మండలం రేచపెల్లి సెక్టర్ పరిధిలోని అంగన్వాడి కేంద్ర లలో ఐ సి డి ఎస్ సూపర్ వైజర్ శైలజ ఆధ్వర్యంలో బుధవారం అంగన్వాడి టీచర్లు బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లచక్కపేట అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సూపర్వైజర్ శైలజ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో నిర్వహించే ప్రీస్కూల్ కార్యక్రమాల పట్ల తల్లులకు పూర్తి అవగాహన కల్పించడం జరిగింది . అంగన్వాడీ కేంద్రాలలో పోషక విలువల తో కూడిన పౌష్టికాహారం అందించడం జరుగుతుంది అని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలలో ఆహ్లాదకరంగా ఆటపాటలతో చక్కని విద్యను అందించే అంగన్వాడీ కేంద్రాలలో 2.5 నుండి 5 సం " లోపు పిల్లలకు చేర్పించాలని కోరారు. చిన్నారులకు విద్యతో పాటు పౌష్టికాహారం అందిస్తాం అని తెలిపారు .ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు వెంకటరమణ, నరసమ్మ, ప్రాథమిక ప్రధానోపాధ్యాయులు వంశి , పాఠశాల టీచర్స్ డి లత, అంగన్వాడీ ఆయాలు ,తల్లులు, కిషోర్ బాలికలు,గ్రామ పెద్దలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో తై బజార్ నిలిపివేయాలి

**సూర్య -కోరుట్ల**



కోరుట్ల మున్సిపాల్ లోతై బజార్ నిలిపివేయాల నీ నేషనల్ హకర్ ఫెడరేషన్ పట్టణ అధ్యక్షుడు షహీద్ మొహమ్మద్ షేక్ ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎక్కడ లేని విధంగా కోరుట్ల మున్సిపల్ అధికారులు తై బజార్ టెండరు నిర్వస్తూ చిరు వ్యాపారుల పొట్ట కొడుతున్నారు అని ఆరోపించారు. గత ఏప్రిల్ మాసంలో హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసినప్పటికీ కోర్టు తీర్పు రాకముందే వసూళ్లకు దిగడం బాధాకరమన్నారు. ఇకనైనా ప్రజాప్రతినిధులు అధికారులు చొరవ తీసుకొని కోర్టు తీర్పు వచ్చేవరకు వసూలు నిలిపివేసి చిరు వ్యాపారులకు ఆదుకోవాలని కోరారు. ఎవరైనా ఒత్తిడి చేస్తే ఎంతటి త్యాగాలకైనా సిద్ధమని అన్నారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షుడు అబ్దుల్ ముసవ్విర్,మారు హనుమక్క ,బాలక్క,అందే లక్ష్మి ,మల్లవ్వ, అలువాల లక్ష్మి, గంగాధర్ ,ముజిబ్,సుభాన్ తదితరులు పాల్గొన్నారు.



## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**సూర్య కోరుట్ల రూరల్**

కోరుట్ల మండలంలోని పైడిమడుగు గ్రామంలో పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేల్యాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ప్రభుత్వ పాఠశాలలోని 2001-2002 సం.10వ తరగతి చదివిన విద్యార్థులు బుధవారం స్థానిక అమ్మవారి ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో వారికి బోధించిన ఉపాధ్యాయులను శాలవాలతో ఘనంగా సన్మానించి వారి ఆశీర్వాదాన్ని తీసుకున్నారు. అనంతరం అందరూ కలిసి భోజనం చేస్తూ పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుని ఒకరికొకరు ఆనందాన్ని పంచుకున్నారు.

## మోతెవాడ హెల్త్ అర్బన్ సెంటర్ ను తనిఖీ చేసిన జిల్లా ఉప వైద్యాధికారి

**సూర్య జగిత్యాల**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని మోతె వాడ హెల్త్ అర్బన్ సెంటర్ ను జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్ బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులపై సిబ్బంది ఏవిధంగా పనిచేస్తున్నారని తెలుసుకోవడానికి హెల్త్ సెంటర్ ను తనిఖీ చేయడం జరిగిందని పేర్కొన్నారు. టీకాల ప్రోగ్రాం గురించి అందరూ తెలుసుకోవాలని అన్నారు. 14 రకాల వ్యాక్సినేషన్లు ఇవ్వడం జరుగుతుందని అన్ని రకాల వ్యాధులకు ప్రాణాంతక వ్యాధులకు వ్యాక్సిన్లు అందుబాటులో ఉన్నాయని వీటిని ఉపయోగించుకోవాలని అన్నారు.

## విద్యుత్ షాక్ తో బాలిక మృతి

**సూర్య బీర్పూర్**

బీర్పుర్ మండల కేంద్రానికి చెందిన సముద్రాల సతీష్ కుమార్తె సముద్రాల అశ్విత మంగళవారం సాయంత్రం కాలకృత్యాలు తీర్చుకోవడానికి బాత్ రూముకి వెళ్లి, తిరిగి వచ్చే క్రమంలో బాత్రూం ఇనుప డోర్ కు ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ రావడం తో మృతి చెందింది. మృతురాలి తల్లి సముద్రాల సునీత బుధవారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ రవీందర్ తెలిపారు.

# విద్యాహక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

-ఎస్ఎఫ్ఐ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి ప్రశాంత్

**సూర్య-పెద్దపల్లి టౌన్**

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ పెద్దపల్లి జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం స్థానిక జిల్లా కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆర్ల సందీప్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశం లో జిల్లా కార్యదర్శి జిల్లాల ప్రశాంత్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలలో ఫీజుల నియంత్రణ లేకుండా పోయిందని, విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రతి సంవత్సరం ఫీజులను పరిమితికి మించి పెంచి వసూలు చేస్తున్నారని



అన్నారు వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఫీజులు నియంత్రణ చట్టాన్ని తీసుకురావాలని వారు డిమాండ్ చేశారు. మరియు ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలలో పాఠ్యపుస్తకాలు దుస్తులు స్టేషనరీ లాంటివి అక్రమంగా అమ్ముతూ ఫీజుల దోపిడీని చేస్తున్నటువంటి పరిస్థితి ఉంది. ప్రభుత్వం ఇచ్చిన ఖచ్చితమైన ఆదేశాలు ఉన్నప్పటికీ వాటిని లెక్కచేయకుండా ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు విచ్చలవిడిగా వ్యాపారం చేస్తున్నాయని అన్నారు ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక సౌకర్యాలు కల్పించాలని కోరారు విద్యాసంవత్సరం ప్రారంభం రోజే విద్యార్థులందరికీ సరిపడా పుస్తకాలు ఏకరూప దుస్తులు విద్యార్థులందరికీ అందే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆర్ల సందీప్ నాయకులు గద్దల సిద్ధార్థ, రోషన్, సృజన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదుల దాడి పిరికిపందల చర్య

-టెర్రరిజంపై ఉక్కుపాదం మోపాలి..

-రాష్ట్రపతికి విహెచ్ పి లేఖ..

**సూర్య-పెద్దపల్లి టౌన్**



జమ్మూ కాశ్మీరులో హిందూ భక్తుల పై టెర్రరిస్టులు చేసిన దాడి హేయ మైన చర్య అని విశ్వహిందూ పరిష త్ నగర అధ్యక్షులు బత్తుల విజయ్ కుమార్ అన్నారు. ఇస్లామిక్ టెర్రరి జంపై భారత ప్రభుత్వం ఉక్కుపాదన్ని మోపాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రపతికి లేఖ రాశారు. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ, జమ్ముకాశ్మీర్లోని శ్రీవైష్ణోదేవి దర్శనాన్ని పూర్తి చేసుకొని శివఖోడి వెళ్తున్న హిందూభక్తుల బస్సుపై తూటాలు పేల్చి 10మందిని పొట్టన పెట్టుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇస్లామిక్ ఉగ్రవాదాన్ని పెంచిపోశి స్తున్న పాకిస్తాన్ పట్ల కఠిన వైఖరి అవలంబించాలని ఆ లేఖలో పేర్కొన్నారు. భారత దేశంలో ఉంటూ ఉగ్రవాదులకు వంతపాడుతున్న రాజకీయ, రాజకీయేతర శక్తులను సైతం ఏరివేయాలని డిమాండ్ చేశారు. ఈమేరకు జిల్లా కలెక్టరు కార్యాలయంలో లేఖను అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార్యదర్శి నాగులమల్యాల సత్యం, జిల్లా సహ సంయోజక్ జుంజిపల్లి దిలీప్, సత్సంగ్ ప్రముఖ్ బొమ్మకంటి రవి, నగర సహకార్యదర్శి సంపత్, నగర గోరక్షక్ కుమార్, ప్రఖండ ప్రముఖ్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## విరాళం అందజేసిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు

**సూర్య ఓదెల**



మండలం లోని మడక గ్రామ ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాల నూతన విద్యా సంవత్సరం ప్రారం భం రోజున శ్రీ భాష్యం రాఘవులు లక్ష రూపాయల విరాళం అందజేశా రు. మడక గ్రామానికి చెందిన రాఘవులు చాలా కాలం ఇదే పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేసి రిటైర్మెంట్ ఇక్కడే పూర్తి పూర్తి చేసుకున్నారు. ఆయన ఇటీవల పరమపదించిన తన సతీమణి అహల్య పేరిట ఈ విరాళాన్ని పాఠశాల అభివృద్ధి కొరకు అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రాఘవులు మాట్లాడుతూ తాను పనిచేసిన పాఠశాల సహాయార్థం అందజేసిన ఈ విరాళం తో చదువులో, క్రీడలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సామర్థ్యం పెంపు కోసం ఈ విరాళాన్ని అందజేయాలని ఆయన కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశోక్ రెడ్డి మాట్లాడుతూ నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాల ద్వారానే సాధ్యమని ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తోడ్పడాలని అన్నారు. ఈ సందర్భంగా శ్రీ భాష్యం రాఘవులు ను పాఠశాల సిబ్బంది అభినందించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ నోముల పద్మావతి ఇంద్రారెడ్డి, పాఠశాల విద్యా కమిటీ మాజీ చైర్మన్ నోముల రమణారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, సిద్దయ్య, రమాదేవి సుహాసిని ,లక్ష్మణ్ ,సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## లాటరీ పద్ధతిలో బెస్ట్ అవైలబుల్ స్కూల్ లో సీట్ల కేటాయింపు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



జిల్లాలో బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ నందు ప్రవేశాలకు సీట్ల కేటాయిం పు లాటరీ పద్ధతిన పారదర్శకంగా పూర్తి చేశామని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తెలిపారు. బుధవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ నందు ప్రవేశాలకు సీట్ల కేటాయింపు ప్రక్రియను దరఖాస్తుదారుల సమక్షంలో లాటరీ పద్ధతిన ఎంపిక చేశారు. 2024-25 సంవత్సరానికి పెద్దపల్లి జిల్లాలో గల బెస్ట్ అవైలబుల్ స్కూల్స్( రెసిడెన్షియల్ %డ% నాన్ రెసిడెన్షి యల్) క్రింద పాఠశాలల్లో ఒకటవ తరగతి (నాన్ రెసిడెన్షియల్) లో 139 మంది దరఖాస్తు చేసుకోగా (70) సీట్లు, 5వ తరగతి (రెసిడెన్షియల్) లో 118 మంది దరఖాస్తు చేసుకోగా (73) సీట్లు లాటరీ పద్ధతిలో కేటాయిం చడం జరిగిందని, మొత్తం 143 సీట్లు ఎంపిక చేయగా 10 శాతం అదనంగా 14 సీట్లు రిజర్వ్ లో ఉంచడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి నాగలేశ్వర్, జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి, గురుకుల ప్రిన్సిపాల్ కోఆర్డినేటర్ జె.జె. థెరిస్సా, తదితరులు పాల్గొన్నారు.

## చదువుల ఆణిముత్యం సాయి సిరి

**సూర్య సుల్తానాబాద్**



ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన 10వ తరగతి ఫలితాల్లో సుల్తానాబా ద్ పట్టణంలోని కేరళ మోడల్ స్కూల్ విద్యార్థిని, చదువుల ఆణి ముత్యం తోడుపునూరి సాయి సిరి 10 జీపీఏ సాధించడం పట్ల కేరళ మోడల్ స్కూల్ కరస్పాండెంట్ సి. ఎస్ నాయర్, వైస్ ప్రిన్సిపల్ స్మిత ఎస్, నాయర్, అధ్యాపకుడు న్యాతరి రాజయ్య లు సాయి సిరికి పుష్పగుచ్ఛం అందించి ప్రత్యేక అభినందనలు తెలిపారు. వికలాంగురాలైనా సాయి సిరి పట్టుదల ఉంటే సాధించలేనిది ఏమీ లేదంటూ నిరూపించి పలువురు విద్యార్థులకు ఆదర్శంగా నిలిచింది. పూర్తి అంగవైకల్యంతో ప్రతిరోజు క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చి విద్యనభ్యసించి పట్టుదలతో పదవ తరగతి ఫలితాల్లో మెరిసిన ఆణిముత్యం సాయి సిరి ప్రస్తుతం కరీంనగర్ లోని శ్రీచైతన్య జూనియర్ కళాశాల లో ఇంటర్మీడియట్ చదువుతున్నది. కాలేజీకి ప్రత్యేకంగా విచ్చేసిన కేరళ మోడల్ స్కూల్ యాజమాన్యం సాయి సిరిని ప్రత్యేకంగా అభినందించారు.

## ఘనంగా గ్రామ దేవత పోచమ్మ కొలుపు

**సూర్య ముత్తారం**



ఘనంగా గ్రామ దేవత పోచమ్మ కొలుపు ముత్తారం మండలం పోతారం గ్రామంలోని ప్రతి ఇంటి నుండి మహిళలు బోనాన్ని ఎత్తుకొని పోచమ్మ గుడి వద్దకు వెళ్లి అమ్మవా రికి నైవేద్యాన్ని సమర్పించారు. గ్రామ దేవత భూ లక్ష్మీ మా లక్ష్మి పోచమ్మ కొలుపు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం, దొడ్డ బాలాజీలు వచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. కాంగ్రెస్ నాయకులు చెల్కల జితేందర్ యాదవ్, నర్ర మల్లయ్య, నెత్తెట్ల కొమరయ్య, చెల్కల సుకుమార్, సంగెం వెంకట్రజం, కోటగిరి శ్రీశైలం, ఒడ్నాల సమ్మ య్య, ఇట్టం గట్టయ్య మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడిలో చేరితే ప్రత్యేక బహుమతులు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



ఎస్సీ కాలనీ ఆంగ్ల మాధ్యమ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చేరిన పిల్లలకు ప్రత్యేక బహుమతులను తన సొంత ఖర్చులతో అందజేస్తానని రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య తెలిపారు. బుధవారం ఆయన ఎస్సీ కాలనీ ఇంగ్లీష్ మీడియం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చేరిన పిల్లలకు ప్రభుత్వ నుండి వచ్చిన ఉచిత దుస్తులు, పాఠ్యపుస్తకాలు, వర్క్ బుక్కులను అందజేశారు. పాఠశాల టీచర్లు, పిల్లలు, తల్లిదండ్రులు, గ్రామస్తులతో కలిసి పాఠశాల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తల్లిదండ్రులు త్వరపడి తమ పిల్లల్ని ఎస్సీ కాలనీ ఆంగ్ల మాధ్యమ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చేర్పించాలని ఈర్ల సమ్మయ్య కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయినులు ఎడ్ల విజయలక్ష్మి, కర్ర సమత, చెన్నూరి భారతి, పిల్లలు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ముకాస గ్రామ అధ్యక్షునిగా కాంతయ్య

**సూర్య-పెద్దపల్లి రూరల్**



పెద్దపల్లి మండలం బ్రాహ్మణపల్లి మున్నూరు కాపు సంఘం గ్రామ శాఖ అధ్యక్షునిగా తోట కాంతయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా కొట్టె నర్సింగం, ప్రధాన కార్యదర్శిగా వేల్పుల మురళి, ప్రచార కార్యదర్శిగా గాండ్ల నర్సింగం, కోశాధికారిగా గాండ్ల రవి (డీలర్) ఏకగ్రీవంగా ఎన్నుకయ్యారు. ఈసందర్భంగా నూతన కార్యవర్గాన్ని కాపు సంఘం నాయకులు, సభ్యులు సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. మున్నూరు కాపు సంఘం బలోపేతానికి తనవంతుగా కృషి అధ్యక్షుడు కాంతయ్య తెలిపారు.

## పుస్తకాలు పంపిణీ

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండలం లోని తుర్కల మద్దికుంట గ్రామంలోని జడ్పీహెచ్ స్కూల్ లో బుక్స్, యూనిఫామ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తుర్కల మద్దికుంట గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్, పెద్దపల్లి వైస్ ఎంపీపీ ముత్యాల రాజయ్య , పాఠశాల చైర్మన్ జామీర్ ఉనిస్స , ప్రధానోపాధ్యాయులు రాంరెడ్డి ,పంచాయతీ సెక్రటరీ మసియోద్దీన్, విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బీరన్న పట్నాల మహోత్సవం

**సూర్య-పెద్దపల్లి రూరల్**



పెద్దపల్లి మండలం కాపులపల్లి గ్రామంలో భీరన్న స్వామి పట్నాల మహోత్సవంలో పాల్గొని ఆలయం లో శాసనసభ్యులు చింతకుంట విజయ రమణ రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ, గ్రామ పెద్దలు ఎమ్మెల్యే ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏడేల్లి శంకర్, సందవేని రాజేందర్, నల్లపు తిరుపతి, మల్లేష్, చిక్కయ్య, సాయి, స్వామి,కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి సోమవారం విద్యుత్ ప్రజావాణి నిర్వహణ

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ సిఎండి ఆదేశాల మేరకు ప్రతి సోమవారం విద్యుత్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు పెద్దపల్లి విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ బొంకూరి సుదర్శన్ బుధవారం తెలిపారు. డిప్యూటీ ఇంజనీర్స్, ఏడిఈ, ఏఈ సెక్షన్ కార్యాలయాల నందు ప్రతి సోమవారం ఉదయం 9-30 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు, అదేవిధంగా ఎస్సీ కార్యాలయం నందు ప్రతి సోమవారం మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలను విద్యుత్ ప్రజావాణి కార్యక్రమంలో తెలియజేయాలని కోరారు

## ఫీల్డ్ వర్క్ చేస్తున్న స్టాఫ్ కిబయో మెట్రిక్ విధానం
# రద్దు చేయాలని డిఎంహెచ్ఓకి వినతి

**సూర్య కరీంనగర్ టౌన్**

తెలంగాణ అర్బన్ హెల్త్ సెంటర్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అర్బన్ హెల్త్ సెంటర్ ఫీల్డ్ వర్కర్ ఏఎన్ఎం లకు బయోమెట్రి విధానము రద్దు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుజాతకి వినతి పత్రం అందజేశారు.సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎడ్ల రమేష్ మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాలో ఎక్కడలేని విధానం కరీంనగర్ అర్బన్ సెంటర్లో బయోమెట్రిక్ విధానం కావాలని గత సెప్టెంబర్ 2023 లో ప్రవేశపెట్టారు. బయోమెట్రిక్ విధానము డిఎంహెచ్ఓ ఆఫీస్ లో గాని జిల్లా ప్రభుత్వ వైద్యశాలల్లో గాని ఇతర పీహెచ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు గాని ఎక్కడ లేదు. ఈ బయోమెట్రిక్ విధానము ఒక అధికారి



ఒత్తిడి మేరకు అర్బన్ హెల్త్ సెంటర్ లో ఫీల్డ్ వర్క్ చేస్తున్న ఏఎన్ఎంలకు పొద్దున, సాయంత్రం రెండుసార్లు వేలిముద్రలు వేయడం తప్పనిసరి చేశారు.దీనివల్ల %ఖుఅఎ% ల నుండి ద్వారా లబ్ధి పొందుతున్న ప్రజలకు సరైన సేవలు అందించలేక పోతున్నారు. పొద్దున్న సాయంత్రం వేలిముద్రలు వేయడం వల్ల ఏఎన్ఎం లకు వచ్చినా నష్టం ఏం లేదు కానీ పొద్దున పూట మాత శిశు హాస్పిటల్కు తరలించడం గాని సర్వేలు చేయడం గాని ఆలస్యంగా సేవలు అందించడం జరుగుతుంది. కాబట్టి ఈ విధానం వల్ల వైద్య సేవలు ఆటంకం కలుగుతున్నది కాబట్టి ఈ బయోమెట్రిక్ విధానం ఫీల్డ్ వర్కర్స్ కి తొలగించాలని డిమాండ్ చేశారు. డి ఎం అండ్ హెచ్ ఓ సుజాత స్పందిస్తూ ఫీల్డ్ వర్కర్స్ వరకు బయోమెట్ విధానం తీసివేయడానికి సహాయం చేస్తానని తెలియజేశారు. జిల్లా అధ్యక్షులు సంపూర్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ స్వరూప, జిల్లా కోశాధికారి స్రవంతి, జిల్లా ఉపాధ్యక్షులు సంతోష్ కుమారి, ఉమాదేవి జిల్లా సహాయ కార్యదర్శి రజిత పాల్గొన్నారు.

## బక్రీద్ పండుగ సందర్భంగా ఏర్పాట్లు చేయాలనీ అధికారులకు విన్నపం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ఈనెల 17 నుండి 19 వరకు మూడు రోజులుగా జరిగే బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లా కలెక్టర్ని కలవడానికి వెళ్తే అందుబాటు లేని లేని కారణంగా డిఆర్ఓ పవన్ కుమార్ కి మైనారిటీ నాయకులు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. 17వ తేదీ నుండి మూడు రోజుల వరకు సాగే బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లాలోని నాలుగు మున్సిపల్ 17 మండలాల పరిధిలోని కబ్రస్తాన్ ఈద్గా లలో మజీద్ ల లో పరిశుభ్రత శానిటేషన్ ఎలక్ట్రిసిటీ వాటర్, కుర్బానీ జీవాల కళాబైరాల తరలించేందుకు ట్రాన్స్పోర్టేషన్ , నమాజ్ వేళల్లో రాత్రి వేళల్లో లాండ్ ఆర్డర్ గోరిగాకుండా కొన్ని మత విదేశాలు కలిగి దుష్టశక్తుల నుండి లాండ్ ఆర్డర్ కాపాడని తగిన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని ఈ వినతిపత్రం మాత్రమే కోరడం జరిగింది. ఈ కార్యక్రమం జిల్లా కాంగ్రెస్ మైనార్టీ అధ్యక్షులు మొహమ్మద్ తాజుద్దీన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్దుల్ రెహమాన్ మైనార్టీ సెల్ నగర అధ్యక్షులు హైమద్ అలీ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు లైఖ్ ఖాద్రి ఉపాధ్యక్షులు ఎండి ఖలీమ్ ప్రధాన కార్యదర్శి సయ్యద్ కరీం ఎండి ఫెరోజ్ జిల్లా స్పోక్ష్ పర్సన్స్ ఆర్గనైజేషన్ సెక్రటరీలు అజీమ్ ల్గొనడం జరిగింది.

## ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్య పెంచాలి

**- ఎంపీపీ కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి, జడ్పీ ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్**

**సూర్య చిగురుమామిడి**



చిగురుమామిడి మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం స్కూల్ పిల్లలకు ఉచిత దుస్తులు, పాఠ్యపుస్తకా లను స్థానిక ఎంపీపీ కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి, జడ్పీటీసీ గీకురు రవీందర్లు పంపిణి చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రో. జయ శంకర్ బడిబాట పేరుతొ గత ప్రభుత్వాల కంటే ప్రస్తుత ప్రభుత్వం ప్రభుత్వ బడులను బలోపేతం చేయడానికి నిధులను సమృద్ధిగా కేటాయించిందనీ తెలిపారు. రాష్ట్రములో అమ్మ ఆదర్శ పాఠశాల పేరుతో అన్ని పాఠశాలల మౌలిక సదుపాయాలతో పాటు, శిదిలావస్థలో ఉన్న పాఠశాలలన్నింటిని పునరనిర్మాణం చేస్తుందన్నారు. పల్లెలలో తండాలలో ఏకోపాధ్యాయ పాఠశాలు మూతపడకుండా మెగా డియస్సీ ద్వారా టీచర్ల ఖాళీలను భర్తీ చేస్తుందన్నారు. పాఠశాలలలో మధ్యాన్న భోజనం పథకం, ఉచిత దుస్తుల పంపిణి, మౌలిక సదుపాయాలతో పాటు పాఠశాల నిర్వహణ భాద్యతను గ్రామ స్వశక్తి సంఘాలకు అప్పగించి, పనులు సత్వరమే అయ్యేలా చూస్తున్నారన్నారు. ప్రభుత్వం కూడా పాఠశాలల పునః ప్రారంబానికి ముందే పాఠ్య పుస్తకాలు, దుస్తులు పంపిణి చేస్తుందన్నారు. మౌలిక సదుపాయల పనులు, దుస్తుల తయారిలో చిగురుమామిడి మండలం జిల్లాలోనే ముందు స్థానములో ఉందన్నారు. మండల అభివృద్ధి అధికారి బాస మధుసూదన్, తహసీల్దార్ ఇప్ప నరేందర్, విద్యాధికారి కొమ్మర శ్రీనివాస్ రెడ్డి, ఏపీఎం సంపత్, అమ్మ ఆదర్శ పాఠశాల ఛైర్మెన్లు గూడెం శిరీష, పోలోజు చైతన్య పంచాయితీ కార్యదర్శి వెంకట రమణ, సీసీ సత్యనారాయణ ప్రధానోపాధ్యాలు పాల్గొన్నారు.

## ఉల్లంపల్లి కరీంనగర్ డెయిరీ అధ్యక్షుడిగా పత్తెం రవీందర్ ఎన్నిక

**సూర్య చిగురుమామిడి**

చిగురుమామిడి మండలం ఉల్లంపల్లి గ్రామ కరీంనగర్ డెయిరీ అధ్యక్షుడిగా పత్తెం రవీందర్ మంగళవారం ఎన్నికయ్యారు.పాల కేంద్రంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో నూతన అధ్యక్షుడిని,డైరెక్టర్లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కానవేని హనుమయ్య,కానవేని మల్లయ్య,పత్తెం తిరుపతి, ఆరేపల్లి తిరుపతి,పత్తేం సమ్మయ్య,కానవేని రాజు,పత్తేం సమ్మయ్య,పత్తేం రాజామొగిలి,సుధగొని రాజేంద్రప్రసాద్,రూట్ సూపర్ వ్జైజర్ సిత రవి,కార్యదర్శి ప్రభాకర్,టెస్టర్ అనిల్ పాల్గొన్నారు.

## దేశ భవిష్యత్
## తరగతి గది నుండే తయారు అవుతుంది

**- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**సూర్య, చొప్పదండి**



బడిబాట కార్యక్రమంలో భాగంగా చొప్పదండి శాసనసభ్యులు మేడిప ల్లి సత్యం మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి లకు, బాలికల ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్ లు పంపిణీ చేశారు.10వ తరగతిలో 10 జీపీఏ సాధించిన యేలిగేటి సవితకు 5 వేల రూపాయల ప్రోత్సాహకం అందచేశారు. అనంత రం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విద్యారంగం పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని, ప్రభుత్వ పాఠశాలలను కార్పోరేట్ స్కూళ్లతో పోటీ పడేలా చర్యలు తీసుకుం టున్నారని తెలిపారు. ముఖ్యమంత్రిని ఆదర్శంగా తీసుకుని చొప్పదండి నియోజకవర్గంలో విద్యారంగానికి మొదటి ప్రాధాన్యత ఇచ్చి విద్యా వ్యవస్థను పటిష్ఠం చేస్తామన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు అడిగిన విధంగా అదనపు తరగతి గదుల నిర్మాణం వెంటనే చేపట్టడంతో పాటు, ప్రహరీ గోడ నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం చొప్పదండి క్రికెట్ ప్రీమియర్ లీగ్ 3వ సీజన్ లో గెలుపొందిన విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గుర్రం నీరజ, ఎంపీపీ చిలుక రవీందర్,ఎంఈఓ వేణు కుమార్,డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి,కౌన్సిలర్ లు కొట్టె అశోక్, పెరుమాళ్ళ గంగయ్య గౌడ్,మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు గుంటి స్వరూప, ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నూతన వస్త్ర పుష్పలంకరణ కార్యక్రమానికి హాజరైన ప్రణవ్

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం చల్లూరు స్వర్ణలత గార్డెన్స్లో మామిడాలపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు గోపు నరేందర్ రెడ్డి - విజయలక్ష్మిల కుమార్తెలు సుదీక్ష, లోహిత నూతన వస్త్ర పుష్పలంకరణ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ హాజరై వారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సాహెబ్ హుస్సేన్, దేశపల్లి కొండల్ రెడ్డి, సతీష్ కుమార్, ముద్దుల ప్రశాంత్, శ్రీపతి రెడ్డి, కొండల్ రెడ్డి, సమ్మిరెడ్డి, సంపత్ రెడ్డి, జగన్ రెడ్డి, మధుసూదన్, మోహన్ రెడ్డి, గట్టయ్య, రాంగోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే టికెట్ ఇప్పించిన పొన్నం పైనే విమర్శలా..?

**సూర్య, జమ్మికుంట**



2018 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున కౌశిక్ రెడ్డికి ఎమ్మెల్యే టికెట్ ఇప్పించి రాజకీయ భిక్ష పెట్టిన పొన్నం ప్రభాకర్ పైనే కౌశిక్ రెడ్డి ఆరోపణలు చేయడం సిగ్గుచేటని మాజీ మార్కెట్ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి విమర్శించారు. తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బూడిద లారీలకు వే బిల్లులు ఉండదనే కనీస పరిజ్ఞానం లేదని, కాంగ్రెస్ పార్టీలో కౌశిక్ రెడ్డికి రాజకీయ భిక్ష పెట్టిన మంత్రి పొన్నం ప్రభాకర్ పై అవినీతి ఆరోపణలు చేయడం సిగ్గుచేటన్నారు.పార్లమెంట్ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీకి ఓట్లు తగ్గాయన్న అక్కసుతో మతిభ్రమించి కౌశిక్ రెడ్డి మాట్లాడుతున్నాడని, మంత్రి పొన్నం ప్రభాకర్ పై పసలేని ఆరోపణలు చేస్తున్నాడని ఇల్లంతకుంట దేవాలయంలో తడి బట్టలతో కౌశిక్ రెడ్డి కుటుంబ సభ్యులతో వచ్చి నిరూపించాలని డిమాండ్ చేశారు. లేదంటే పార్టీకి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలన్నారు. కౌశిక్ రెడ్డి ని కేసిఆర్ ఎమ్మెల్సీగా ప్రతిపాదన చేస్తే గవర్నర్ కౌశిక్ రెడ్డి ప్రవర్తనతో రిజెక్ట్ చేశారని, గవర్నర్ తమిళ్ సై పై అవాకులు చెవాకులు మాట్లాడిన కౌశిక్ రెడ్డికి జాతీయ మహిళా కమిషన్ నోటీసులు జారీ చేసిందన్నారు. ఢిల్లీకి వెళ్లిన కౌశిక్ రెడ్డి జాతీయ మహిళా కమిషన్ కు క్షమాపణలు చెప్పి తప్పైందని కాళ్లు మొక్కి వచ్చాడని ఆరోపించారు. 2023లో దళిత ఓట్లతో బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేసి ఎమ్మెల్యేగా గెలిచాడని, గతంలో మానేరు వాగులో అక్రమంగా ఇసుక దందా చేసిన ఎమ్మెల్యే ఇప్పుడు మట్టి దందా చేస్తున్నాడని, ఈయన అవినీతి, అక్రమాలు గుర్తించి కోర్టు ఎమ్మెల్యేగా భర్తరఫ్ చేయక ముందే నిజాయితీగా ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని సమ్మిరెడ్డి డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు సాయిని రవి, దిడ్డి రాము, మైస మహేందర్, చంద్రగిరి శ్రీనివాస్, గడ్డం దీక్షిత్ తదితరులు పాల్గొన్నారు.

## మెకానికల్ ఇంజనీర్‌కి అపూర్వ అవకాశాలు

**సూర్య, హుజురాబాద్ రూరల్**



శాస్త్రీయ సాంకేతిక పరిశోధనలలో మెకానికల్ ఇంజనీరింగ్ కి అపూర్వ అవకాశాలున్నాయని కిట్స్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ కందుకూరి శంకర్ అన్నారు. బుధవారం హుజురాబాద్ మండలం సింగాపూర్ కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో మెకానికల్ ఇంజనీరింగ్ చదువుతున్న నాలుగవ సంవత్సరం విద్యార్థులకు జూనియర్ విద్యార్థులు వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెకానికల్ ఇంజనీరింగ్ లో అపార ఉపాధి అవకాశాలు ఉన్నాయని, వస్తు తయారీ, పరిశ్రమ లోహ సంగ్రహణ పరిశ్రమలు, ఆటోమొబైల్, ఏరోస్పేస్ రంగాలలో ఉపాధి విద్యా పరిశోధనలకు ఎన్నో అవకాశాలు ఉన్నాయన్నారు. చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు దాదాపు అందరి విద్యార్థులకు క్యాంపస్ ప్లేస్ మెంట్స్ లో ఉద్యోగాలు వచ్చాయని అన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ కే. ఈశ్వరయ్య మాట్లాడుతూ చివరి సంవత్సర విద్యార్థులకు ఫేర్ వెల్ వీడ్కోలు ఇవ్వడం ఒక మంచి సాంప్రదాయమని, సీనియర్ విద్యార్థుల పనితనమును బట్టి జూనియర్ విద్యార్థులకు ఉపాధి అవకాశాలు వస్తాయన్నారు. సీనియర్ విద్యార్థులు జూనియర్లు లకు తగిన సలహాలు ఇవ్వాలని అన్నారు. మెకానికల్ విభాగాధిపతి, డీన్ డాక్టర్ ఎంవి. సతీష్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు స్టార్టప్ కంపెనీలు పెట్టేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. తమ ఆలోచనలను, తమ ఆశయాలను యదార్థ రూపంలోకి తీసుకురావాలని కోరారు. సమాజానికి సేవ చేయాలని అన్నారు. సభలో కళాశాల శిక్షణ, ఉపాధి సమన్వయకర్త డాక్టర్ కే. విజయలక్ష్మి ని సన్మానించారు. అధ్యాపకులను శాలువాలతో సత్కరించారు. ఈ సభలో కళాశాల అకాడమిక్ కో ఆర్డినేటర్ డాక్టర్ జి. మల్లయ్య, సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ అనిల్, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా డిసీసీ కార్యదర్శిగా హరి ప్రసాద్ రెడ్డి

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన హరిప్రసాద్ రెడ్డిని కరీంనగర్ జిల్లా డిసిసి కార్యదర్శిగా నియమిస్తూ జిల్లా అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ ఉత్తర్వులు జారీ చేయగా హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ప్రణవ్ బాబు నియామకపు పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, సోనియా గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వంగల కొండల్ రెడ్డి, కర్ర రవీందర్ రెడ్డి, శివరాత్రి రాజు, కట్కూరి రాజేందర్ రెడ్డి, గుటం సమ్మిరెడ్డి, నరసింహారెడ్డి తదితరులు ఉన్నారు.



# సూర్య

www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

గురువారం 13 జూన్ 2024



# ప్రొ॥ జయశంకర్ బడి బాట కార్యక్రమాన్ని ప్రారంభం

**-ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**- ప్రభుత్వ పాఠశాలలో చదువుకుని ఎమ్మెల్యే అయిన**

**సూర్య బోయినపల్లి**



బోయినిపల్లి మండలం విలాసాగర్ గ్రామంలో జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ప్రొ// జయశంకర్ బడి బాట కార్యక్రమంలో భాగంగా యూనిఫామ్స్ పుస్తకాల పంపిణీ చేసిన చొప్పదండి నియోజకవర్గ శాసనసభ్యులు మేడిపల్లి సత్యం పాఠశాల ఆవరణలో మొక్కను నాటారు.మట్టిలో మాణిక్యాలు మన విద్యా కుసుమాలు లక్ష్య సాధనకు లక్షల రూపాయల ఫీజులు కట్టి కార్పొరేట్ స్కూళ్లకే వెళ్లక్కర్లేదు సర్కారు బడిలో చదివి కూడా సత్తా చాటగలమని నిరూపించాలని విద్యార్థులకు సూచించారు.నేను కూడా ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్నాను 5వ తరగతలో నేను ఎమ్మెల్యే కావాలని కోరుకున్నాని, మీరు కూడా ప్రతి ఒక్కరి మంచి లక్ష్యం వైపు నడవాలని అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న సదుపాయాలను తల్లిదండ్రులు వినియోగించుకొని పిల్లలని ప్రభుత్వ పాఠశాల చదివించాలని అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి పర్లపల్లి వేణుగోపాల్,మాజీ డిసిఎంఎస్ సురేందర్ రెడ్డి,సెస్ డైరెక్టర్ కొట్టపల్లి సుధాకర్, తహసిల్దార్ పుష్పలత ఎంపీడీవో జయశీల, మండల విద్యాధికారి శ్రీనివాస్ దీక్షితులు,ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి, మాజీ జెడ్పిటిసి పులి లక్ష్మీపతి గౌడ్,ఎంపీటీసీ అక్కనపల్లి ఉపేందర్,జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు కూస రవీందర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భీమ్ రెడ్డి మహేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఏనుగుల కనకయ్య,జోగు, సురేందర్ ,రామిరెడ్డి శ్రీనివాస్ ,సందిసంపత్ కుమార్, సంభ లక్ష్మీరాజం,బందారి రాములు, ఏనుగుల ప్రశాంత్, నాగుల వంశీ, నిమ్మ వినోద్ రెడ్డి, బోయిని ఎల్లేష్ ,అక్కనపల్లి కరుణాకర్ , అమ్మిగల్ల గోపాల్,రాజు, మొండయ్యా, శాలివాహన శ్రీనివాస్, రాకేష్,మంద వెంకటేష్, లాల్ కనకయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మర్రిగడ్డలో ఉచిత పాఠ్యపుస్తకాలు ఏకరూప దుస్తుల పంపిణి

**సూర్య చందుర్తి**



వేసవి సెలవుల అనంతరం నూతన విద్యా సంవత్సరం పునఃప్రారంభం సందర్భంగా మర్రిగడ్డ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు బుధవారం రోజున ఉచిత పాఠ్య పుస్తకాలు యునిఫాం ను ఎంపిటిసి దారం కావ్య బాల్ రెడ్డి చేతుల మీదుగా పంపిణి చేశారు అనంతరం ఎంపిటిసి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని రకాల వసతులు ఉన్నాయని అన్ని అర్హతలు అనుభవం కలిగిన ఉపాధ్యాయులచే విద్యా బోధన కంప్యూటర్ విద్యతో పాటు డిజిటల్ రూపంలో విద్యా బోధన ప్రభుత్వ పాఠశాలలో అందుబాటులోనికి వచ్చిందని ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలో చేరి నాణ్యమైన విద్యను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వినయ్ కుమార్ దారం బాల్ రెడ్డి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటి చైర్ పర్సన్ బైరగోని అనిత ఉపాధ్యాయులు గంగనర్సయ్య, సావిత్రి వేణు, రవి మేడికాల అంజయ్య విద్యార్థులు పాల్గొన్నారు

## తహసిల్దార్‌పై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు ఎంపీటీసీ లేఖ

**సూర్య చందుర్తి**



చందుర్తి తాసిల్దార్ అవినీతికి పాల్పడుతున్నాడని అతనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని మండలంలోని బండపల్లి ఎంపీటీసీ గడ్డం రణధీర్ రెడ్డి బుధవారం రోజున రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్కు తమ లేఖ ద్వారా ఫిర్యాదు చేశారు చందుర్తి మండలం బండపల్లి గ్రామంలోని ఎల్లంపల్లి నీటి నిల్వలో భాగంగా నిర్మించిన చెరువులో గ్రామానికి చెందిన వ్యక్తి తమ సొంత వ్యవసాయ సాగునీటి కొరకు బోర్ బావి నిర్మించడమే కాకుండా చెరువులో బావి ని గాజులతో మరమ్మతు చేయించి నీటిని వాడుకుంటున్నాడని ఇట్టి విషయంపై తాసిల్దార్ కు ఫిర్యాదు చేసిన నీటిపారుదల శాఖ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడమే కాకుండా దగ్గరుండి వ్యక్తికి సహకరించారని అలాగే తాసిల్దార్ కార్యాలయానికి పనులపై వెళ్లే వాళ్ల నుండి డబ్బులు వసూలు చేస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారని వెంటనే తాసిల్దార్ తాసిల్దార్ కార్యాలయ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ఈ లేఖలో పేర్కొన్నారు

## నర్మాల ఎంపీ యుపిఎస్ పాఠశాలలో ఉపాధ్యాయులను భర్తీ చేయండి

**- జిల్లా విద్యాధికారికి విద్యార్థుల తల్లిదండ్రుల విజ్ఞప్తి...**

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండలం నర్మాల ఎంపీ యుపిఎస్ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులను భర్తీ చేయాలని తల్లిదండ్రులు ప్రభుత్వాన్ని విద్యాశాఖ అధికారులను కోరుతున్నారు. 25 సంవత్సరాల క్రితం ప్రాథమికోన్నత పాఠశాలగా కొనసాగి,గత పది సంవత్సరాల నుండి 8వ తరగతి వరకు నడపబడింది. ఎందరో ఉద్యోగస్తులను మేధావులను, రాజకీయ నాయకులను స్థిరపరిచి ఎందరికో రాజకీయ భవిష్యత్తును తీర్చిదిద్దింది. సుమారు పాఠశాలలో 100 మందికి పైగా విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. ఎస్ఏ బయో సైన్స్ 1, ఎల్ పి హిందీ 1, ఎస్ జి టి ముగ్గురు ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. ఒకటి నుండి 8వ తరగతి వరకు స్కూల్ అసిస్టెంట్ బయోసైన్స్ 1- స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్1- స్కూల్ అసిస్టెంట్ సోషల్1- హిందీ లాంగ్వేజ్ పండిత్ 1- ఎస్ జి టి 4, మొత్తం 8 పోస్టులు భర్తీ చేస్తే విద్యార్థులకు విద్యానందించటానికి సులభతరం అవుతుంది. ప్రస్తుతం జరుగుతున్న పదోన్నతులు బదిలీలలో నర్మాల ఎంపీ యుపిఎస్ పాఠశాలకు తగినన్ని పోస్టులు మంజూరు చేసి విద్యార్థుల అభివృద్ధికి తోడ్పడుతూ ఉన్నత విద్యను అభ్యసించుటకు ప్రభుత్వం దృష్టి సారించాలని, జిల్లా విద్యాధికారి ప్రత్యేక చొరవ తీసుకొని పాఠశాలకు తగినన్ని ఉపాధ్యాయుల పోస్టులు భర్తీ చేయాలని , అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్, విద్యార్థుల తల్లిదండ్రులు మహిళా సంఘాలు గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## టెన్నిస్ కోర్ట్‌ను ప్రారంభించిన జిల్లా ఎస్పీ

**సూర్య రాజన్న సిరిసిల్ల**



రాజన్న సిరిసిల్ల జిల్లా నూతన జిల్లా పోలీస్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన టెన్నిస్ కోర్ట్ ను జిల్లా ఎస్పీ అధికారులతో కలిసి బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో పని చేస్తున్న అధికారులు,సిబ్బంది సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. అధికారులు, సిబ్బంది శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండేందుకు ఈ టెన్నిస్ కోర్టు అందుబాటులోకి తీసుకరావడం జరిగిందని అన్నారు.నిత్యం శాంతి భద్రతల పరిరక్షణలో బిజీగా ఉండే సిబ్బందికి క్రీడలు మానసిక స్థైర్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయన్నారు.పోలీస్ అధికారులు,సిబ్బంది వారి పిల్లల కోసం ఫ్లడ్ లైట్ ల వెలుగులతో అందుబాటులోకి తీసుకవచ్చిన అత్యాధునిక టెన్నిస్ కోర్టును సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి,ఆర్.ఐ లు మాధుకర్, యాదగిరి, రమేష్, సి.ఐ రఘుపతి, సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు కందికట్కూరుకు ఎమ్మెల్యే రాక

**ఇల్లంతకుంట.సూర్య.**

నేడు గురువారం మండలంలోని కందికట్కూరు కు మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ రానున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూంపల్లి రాఘవరెడ్డి బుధవారం ప్రకటనలో తెలిపారు. కందికట్కూరు గ్రామంలో పెద్దమ్మ జాతర మహోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొననున్నట్లు తెలిపారు.మండల ప్రజాప్రతినిధులు,మాజీ ప్రజాప్రతినిధులు,అన్ని గ్రామాల అధ్యక్షులు,అనుబంధ సంఘాల అధ్యక్షులు,మహిళ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజవంతం చేయాలని మీడియా సెల్ కన్వీనర్ బెజ్జంకి శ్రీను కోరారు.

## నేటి నుండీ ప్రజాపాలన ఫిర్యాదుల స్వీకరణ

**ఇల్లంతకుంట.సూర్య**



ప్రజా అవసరాల, సమస్యలపై ప్రభుత్వం ప్రజపాలన పిర్యాదులు స్వీకరించనున్నట్లు ఎంపిపి వుట్కూరి వెంకటరమణారెడ్డి తెలిపారు.గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయములో ఉదయం10గం. నుండి మ.1గం.వరకు మాత్రమే స్వీకరించబడునని మండల ప్రజలు గమనించలని కోరారు.అర్జీదారులు ఆధార్ కార్డు,రేషన్ కార్డు,కార్డు, గ్యాస్ బుక్, కరెంట్ బిల్లు,మొబైల్ ఫోన్ పట్టుకొని రాగలరు.మీ యొక్క మొబైల్ ఫోన్ కు ఓటీపీ వస్తాదని,వెంటనే ఓటిపిని చెబితే అర్జీ ఆన్లైన్లో నమోదు అవుతుందని తెలిపారు.సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## నర్సింగాపూర్ నుండి కరీంనగర్ వెళ్తున్న క్రమంలో పాస్ పోర్ట్ పడిపోయినది

**సూర్య బోయినపల్లి**

బోయినపల్లి మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన గజ్జల పరుశు రాములు తండ్రి రాజయ్య యొక్క పాస్‌పోర్ట్ నెంబర్ K4781279 గల దానిని రినివాల్ చేసుకొనుటకు కరీంనగర్ కు బైకు మీద వెళుతుండగా దారిలో పడిపోయినది. ఎంత వెతికినా దొరకలేదు. ఎవరికైనా నా పాస్పోర్టు దొరికినచో ఇవ్వగలరు వారికి తగిన పారితోషికం అందించబడును.

## నేడు మహిళ గ్రామసభలు

**సూర్య, ఇల్లంతకుంట**

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారంతో నేడు గురువారం మండలంలోని అన్నీ గ్రామాల్లోని గ్రామపంచాయితీ అవరణాల్లో ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో మహిళ గ్రామసభలు నిర్వహించనున్నట్లు ఎంపిడిఓ శ్రీనివాస మూర్తి బుధవారం తెలిపారు. అన్నీ గ్రామాల్లోని స్వశక్తి సంఘాల మహిళలు పూర్తి స్థాయిలో సమావేశానికి హాజరు అయ్యేలా చూడాలని పంచాయతీ కార్యదర్శులు అదేశించినట్లు చెప్పారు. వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో వచ్చే వ్యాదులు ప్రభలకుండా జాగ్రత్తలు తీసుకునేలా అవగహన కల్పించనున్నట్లు తెలిపారు.

## పోలీసువారి మెగా జాబ్ మేళాను వినియోగించుకోవాలి

**– యువజన నాయకుడు యం రాజు**

**ఇల్లంతకుంట. సూర్య**



రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీసు వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాబ్ మేళాను నిరుద్యోగ యువత వినియోగించుకోవాలని మండల యువజన నాయకుడు మామిడి రాజు కోరారు.బుధవారం సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కల్యాణ లక్ష్మీ ఫంక్షన్ హాల్ లో సుమారుగా 60 కి పైగా కంపెనీల సహాయంతో 1000 పైగా ఉద్యోగ అవకాశాలతో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు,పదవ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ, బి.టెక్, ఎంబీఏ, ఎంసీఏ బి.ఫార్మసీ,ఎం ఫార్మసీ ల లోఉత్తీర్ణులైన నిరుద్యోగ యువతి యువకులు వినియోగించుకోవాలని కోరారు.జాబ్ మేళాకు వెళ్లే యువతీ యువకులకు వాహన సదుపాయం కల్పించబడుతుందని తెలిపారు.

## చిన్నారులు అంగన్ వాడి పిలుస్తోంది రండి

**- ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మజ**

**సూర్య గంభీరావుపేట**



చిన్నారులను బడిబాట పట్టించేందుకు, ఐదేళ్ల లోపు పిల్లలను అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించాలని కోరుతూ ఇంటింటికి తిరిగి తల్లిదండ్రుల్లో చైతన్యం కలిగించారు.గంభీరావుపేట మండలం నర్మాల గ్రామంలో సిడిపిఓ అలేఖ్య ఐసిడిఎస్ సూపర్ వైజర్ పద్మజ ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు.చిన్నారులను అంగన్వాడి సెంటర్ కు తీసుకువచ్చి అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. అంగన్వాడీ టీచర్లు అంజలి పద్మ ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి రోజూ పాఠశాలల్లో విద్యార్థులకు స్పోర్ట్స్ పీరియడ్, లైబ్రరీ ఉండేలా చర్యలు-

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ - పాఠశాల గేట్ ఏర్పాటుకు 50 వేల రూపాయల చెక్కు అందజేత**

**- జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, రాఘవాపూర్ వేసవి సెలవుల అనంతరం పునః ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

**సూర్య-పెద్దపల్లి రూరల్**

ప్రతిరోజూ పాఠశాలల్లో విద్యార్థులకు స్పోర్ట్స్ పీరియడ్, లైబ్రరీ ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రధానోపాధ్యాయులకు తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పెద్దపల్లి మండలం రాఘవాపూర్ గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను వేసవి సెలవుల అనంతరం పాఠశాలల పునఃప్రారంభం సందర్భంగా సందర్శించారు. పాఠశాలకు విచ్చేసిన జిల్లా కలెక్టర్ కు ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. పాఠశాలను ఆసాంతం పరిశీలించిన కలెక్టర్ అమ్మ ఆదర్శ కమిటీ ద్వారా చేపట్టిన పనుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో న్యూట్రి గార్డెన్ ద్వారా విద్యార్థులకు పౌష్టికాహారం అందేలా చూడాలని అన్నారు. పాఠశాల కిచెన్ షెడ్ ను పరిశీలించిన కలెక్టర్ మధ్యాహ్న భోజన కార్మికులు విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, ఏదైనా సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకొని రావాలని అన్నారు. పాఠశాలకు వచ్చే బియ్యం నాణ్యతను పరిశీలించి తీసుకోవాలని, నాణ్యమైన బియ్యం రాని పక్షంలో వెంటనే తెలియజేయాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య అనుగుణంగా టాయిలెట్లు ఏర్పాటు చేయాలని, టాయిలెట్లలో టైల్స్ వేయాలని, వాటిని పకడ్బందీగా ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. రాత్రి పూట



పాఠశాల వద్ద ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా చూడాలని, దీనికి గ్రామ పెద్దల సహకారం తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ విద్యార్థులతో ముచ్చటించారు. సమ్మర్ హాలిడేస్ ఎలా గడిపారంటూ విద్యార్థులను ప్రశ్నించారు. మన జీవిత స్థాయిని, జీవన విధానాన్ని విద్య మాత్రమే మార్చగలుగుతుందని, మన పూర్వపు తరాల వారికి రాని అవకాశం మనందరికీ వచ్చిందని, మనకు అందిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ ప్రతి ఒక్కరూ రోజూ చదువుకోవాలని కలెక్టర్ సూచించారు. విద్యా ర్థులు పాఠశాలకు రెగ్యులర్ గా హాజరుకావాలని, చిన్నతనం నుంచి మంచి ఆహారపు అలవాట్లు చేసుకోవాలని, బయట జంక్ ఫుడ్ తినవద్దని, ప్లాస్టిక్ వస్తువులలో ఇచ్చే ఆహారం ఎట్టి పరిస్థితుల్లోనూ తినవద్దని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. పదవ తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేశామని, జీవితంలో మొట్ట మొదటి పబ్లిక్ పరీక్షలు పదవ తరగతిలో ఎదుర్కొంటామని, మంచి మార్కులతో ప్రతి ఒక్క విద్యార్థి ఉత్తీర్ణత సాధించాలని, టీచర్లు చెప్పే పాఠాలు శ్రద్ధగా వినాలని, మన స్నేహితులు పాఠశాలకు రెగ్యులర్ గా రాని పక్షంలో వారి వెంటపడి రెగ్యులర్ గా వచ్చేలా చూసుకోవాల్సిన బాధ్యత కూడా మనపై ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు. పాఠశాలల్లో ఇకనుంచి ప్రతి రోజు స్పోర్ట్స్, లైబ్రరీ పీరియడ్ ఉండేలా చర్యలు తీసుకున్నామని, విద్యార్థులు ప్రతిరోజు కొంత సమయాన్ని క్రీడలు ఆడటానికి కేటాయించాలని, లైబ్రరీ పీరియడ్ సమయంలో మంచి పుస్తకాలను చదవడం అలవర్చుకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గేటు లేదని, పాఠశాల ఆవరణలో పశువులు సంచరిస్తున్నాయని, గేటు ఏర్పాటు చేయాలని విద్యార్థి కోరగా, వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్ గేటు ఏర్పాటుకు ఎంత ఖర్చు అవుతుందో తెలుసుకొని దానికి అవసరమైన 50 వేల రూపాయల చెక్కును కలెక్టర్ ప్రధానోపాధ్యాయులకు అందించారు. అనంతరం జిల్లా కలెక్టర్ పాఠశాలలోని విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్, పాఠ్య పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సమావేశంలో ఏ డి ఆర్ డీఓ రవికుమార్, ప్రధానోపాధ్యాయులు వి.హనుమంతు, పి.ఈ.టి సురేందర్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్పర్సన్ జె.శ్రీవాణి, పంచాయతీ సెక్రెటరీ శ్రీధర్, ఎంపిఓ సుదర్శన్, ఎ పి ఎం సంపత్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలలో మెరుగైన వసతులు కల్పించే విధంగా చర్యలు

**- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**సూర్య - కథలాపూర్**

ప్రభుత్వ పాఠశాలలలో మెరుగైన వసతులు కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు.మండలంలోని అంబారీ పేట ప్రభుత్వ పాఠశాలలలో బుదవారం ప్రో: జయ శంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా జ్యోతి ప్రజ్వలన చేసి విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పుస్తకాలు, నోట్ బుక్కులు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలోనే నాణ్యమైన విద్య లభిస్తోందని, ప్రతీ ఒక్కరికీ విద్యను అందించాలని ఏ ఒక్కరు విద్యకు దూరం కావద్దని ప్రయివేటు పాఠశాలలకు దీటుగా పోటీ పడేలా ప్రభుత్వ పాఠశాలలను పటిష్ఠం చేస్తుందని అన్నారు. రెండు రోజుల క్రితం ముఖ్యమంత్రి హైదారాబాద్ లోని రవీంద్ర భారతి కార్యక్రమంలో మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు పదికి



పది మార్కులు సాధిస్తే రాబోవు కాలంలో ఒక ఉత్సావం నింపేల కార్యక్రమం నిర్వహించారని అన్నారని అన్నారు. గతంలో చాల మంది విద్యార్థులు పదవ తరగతి, ఇంటర్ తర్వాత చదువులు మానేసి పని చేయడం కోసం దుబాయి, ముంబాయి ప్రాంతాలకు వెళ్లే వారని, అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర రెడ్డి విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని ప్రవేశపెట్టి ఎంతోమంది విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపారని గుర్తు చేశారు. గత ప్రభుత్వంలో టీచర్ పోస్టుల భర్తీ ప్రక్రియ జరగలేదని ఉమ్మడి రాష్ట్రంలోనె టీచర్ నియామకాలు జరిగాయాని అన్నారు. త్వరలోనే రాష్ట్రంలో మెగా డిఎస్సీ నిర్వహిస్తామని చెప్పారు. పాఠశాల జీవితం మళ్లీ రాదని ఇపుడే కష్టపడి చదివి తల్లిదండ్రులకు, ఊరుకు పేరు తీసుకురావాలని అన్నారు. అంబారిపేట పాఠశాలల మౌలిక వసతుల నిర్మాణం కోసం సుమారు 11లక్షల నిధులు మంజూరు చేశామని,మండలానికి రూ కోటి రూపాయల నిధులు మంజూరు చేశామని తెలిపారు. విద్యార్థులకు ఉన్నతమైన విద్యను అందించాఢా నికి క్వాలిఫై ఉపాధ్యాయులు ఆంగ్ల భోధన చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాంబాబు, తహశీల్దారు కుతుబ్ బుద్దిన్,ఎం ఈ ఓ ఆనందరావు, ఎంపిపి జవ్వాజి రేవతి, ఎంపీటీసీ వేముల గంగరాజం,పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిసాన్ రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు అన్నారు.

# బాలల హక్కులను కాపాడుదాం...

**- సీనియర్ సివిల్ జడ్జి రాధిక జస్వాల్**

**సూర్య సిరిసిల్ల టౌన్**

బాలల హక్కులను కాపాడుతూ వారి బంగారు భవిష్యత్తుకు పునాది వేద్దామని సిరిసిల్ల సీనియర్ సివిల్ జడ్జి రాధిక జస్వాల్ పిలుపునిచ్చారు. ప్రపంచ బాల కార్మిక నిరోధక దినోత్సవం సందర్భంగా హెల్పింగ్ హార్ట్స్ వెల్ఫేర్ సొసైటీ, స్వచ్ఛంద సంస్థ,అధ్యక్షుడు ఆలువాల ఈశ్వర్ ఆధ్వర్యంలో స్థానిక సిరిసిల్ల కుసుమ రామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాల కార్మికుల నిర్మూలన,బాలల హక్కుల పట్ల అవగాహన ప్రజల్లో కల్పించేందుకు సంతకాల సేకరణతోపాటు విద్యార్థులకు డ్రాయింగ్ కాంపిటీషన్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీనియర్ సివిల్ జడ్జి జస్టిస్ రాధికా జైస్వాల్జి,ల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం,జిల్లా బాలల సంక్షేమ సమితి చైర్మన్ కమటం అంజయ్య హాజరైనారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థ నిర్మూల కోసం ప్రపంచ కార్మిక సంస్థ ప్రతి సంవత్సరం ఒక స్పష్టమైన ఆలోచనతో ప్రజలకు అవగాహన కల్పించాల్సిందిగా స్వచ్ఛంద సంస్థలను,ప్రభుత్వ శాఖలను కోరుతుందని అన్నారు.ఈ సంవత్సరం బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం ప్రపంచ వ్యాప్తంగా తీసుకున్న నిర్ణయం మేరకు లెట్స్ ఆక్ట్ ఆన్ అవర్ కమిట్మెంట్స్ అగైనెస్ట్ చైల్డ్ లేబర్ అనే నినాదంతో ముందుకు వెళుతున్నట్లు వివరించారు. సమాజంలో విస్తృత అవగాహనకు,బాల కార్మిక నిర్మూలన కోసం



ప్రజల్లో సంకల్పం పెంచేందుకు స్వచ్ఛందంగా తాము బాధ్యతలను తీసుకునేందుకు సిగ్నేచర్ క్యాంపులు దోహద పడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బాలల సంక్షేమ సమితి చైర్మన్ కమటం అంజయ్య,హెల్పింగ్ హార్ట్స్ అధ్యక్షుడు ఆలువాల ఈశ్వర్,ప్రధాన కార్యదర్శి కనుకుంట్ల తిరుమల,సైకాలజిస్ట్ పున్నంచందర్,హెడ్మాస్టర్ మోతీలాల్,చింతోజు భాస్కర్,బార్ ప్రెసిడెంట్ సంజీవరెడ్డి,అడ్వకేట్ అడేపు వేణు,రోజా,పాకాల శంకర్ గౌడ్,విజయలక్ష్మి,సుష్మా,నిషాద్ పాల్గొన్నారు.





# ఎన్టీపీసీ కాంట్రాక్ట్ కార్మికుడు దుర్మరణం

**సూర్య-గోదావరిఖని:**

రామగుండం ఎన్టీపీసీ ప్రాజెక్టులోని ఆరవ యూనిట్ ఈ.ఎస్.పి పాస్ డి వద్ద పనిచేస్తున్న అర్జున్ మారండి (37) అనే కాంట్రాక్ట్ కార్మికుడు విధి నిర్వహణలో బుధవారం ప్రమాదవశాత్తు కిందపడి అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. వివరాల్లోకి వెళితే ఒరిస్సా రాష్ట్రానికి చెందిన అర్జున్ మారండి ప్రాజెక్టులోని ప్రభాత్ ఇంజనీరింగ్ వర్క్స్ ఆధ్వర్యంలో కాంట్రాక్ట్ కార్మికుడిగా పనిచేస్తున్నాడు. ఉదయం విధి నిర్వహణలో ఉండగా ప్రమాదవశాత్తు కిందపడి మృతి చెందడంతో కాంటాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ నాయకులు అధికారులతో మాట్లాడి మృతిని కుటుంబానికి నష్టపరిహారం అందే విధంగా సహకరించారు. వర్క్ మెన్ కాంపెన్సేషన్ పాలసీ కింద వచ్చే డబ్బులతో పాటు ఎన్టీపీసీ నుండి వచ్చే ఇన్సూరెన్స్ రూ.10,00000, కాంట్రాక్టర్ద్ ద్వారా ఎక్స్గ్రే షియా కింద రూ.6,00,000, ప్రభాత్ ఇంజనీరింగ్ కంపెనీలో మృతుని కుటుంబంలో ఒకరికి కాంట్రాక్ట్ కార్మికునిగా అవకాశం, దహన సంస్కారాల క్రింద ఒక లక్ష రూపాయలు, మృతదేహాన్ని ఒరిస్సాకు తరలించడానికి పూర్తి ఖర్చులు భరించే విధంగా సంబంధం జరిగింది. ఇట్టి ఒప్పందాన్ని నెల రోజుల్లో అమలు అయ్యేలా చూడాలని కార్మిక సంఘాల నాయకులు అధికారులను డిమాండ్ చేశారు.

# నకిలీ పాస్ బుక్ ల తయారు చేస్తూ.... మోసాలకు పాల్పడుతున్న వ్యక్తి అరెస్ట్

**- రిమాండ్ కు తరలింపు**

**- చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు**

**సూర్య కోనరావుపేట**

నకిలీ భూమి పట్టా పాస్ బుక్కులు తయారు చేస్తూ మోసాలకు పాల్పడుతున్న వ్యక్తిని కోనరావుపేట పోలీసులు అరెస్టు చేసి బుధవారం రిమాండ్ కు తరలించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట పోలీస్ స్టేషన్ లో సిఐ వెంకటేశ్వర్లు వివరాలను వెల్లడించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండల కేంద్రానికి చెందిన ముస్కూరి కాశీరాం అనే వ్యక్తి గతంలో మండల కేంద్రంలో ని తహసిల్దార్ కార్యాలయంలో పనిచేసి భూముల రికార్డులు, రెవెన్యూ అధికారులతో సంబంధాలు ఉన్నాయని ప్రజలను నమ్మించి నకిలీ పాసుబుక్కులను తయారుచేసి, భూములను ఆన్లైన్ చేపిస్తానని మోసాలకు పాల్పడుతున్నాడు. ఈ క్రమంలో కోనారావుపేట కు చెందిన దండవుల కనకయ్య అనే వ్యక్తి కి ప్రభుత్వ భూమి పొందడానికి సహాయం చేస్తానని, 3 ఎకరాలకు పట్టా పాస్ పుస్తకం ఇచ్చి భూమి చూపిస్తానని నమ్మించి అతడి వద్ద రూ. లక్ష తీసుకొని అతడి భార్య దండగుల పోషవ్వ పేరు మీద గ్రామ శివారులోని సర్వే నెంబర్ 367 లో మూడెకరాల భూమి ఉన్నట్టుగా ఒక పాత పాస్ బుక్ ను నకిలీ ముద్రలు ఉపయోగించి, నకిలీ పాస్ పుస్తకాలను తయారుచేసి ఇచ్చాడు. అనంతరం దండుగుల కనకయ్య రెండేళ్ల తర్వాత అతడు చూపించిన చోట భూమి సాగు చేసుకుంటూ ఉండగా ఫారెస్ట్ అధికారులు వచ్చి ఇది అటవీ భూమిని కనుకయ్యను వెళ్ళగొట్టారు. దీంతో కనకయ్య కాశీరాం నిలదీయగా డబ్బులు తీసుకున్నందుకు పాసుబుక్ ఇచ్చానని మరోసారి డబ్బులు అడిగితే చంపేస్తానని బెదిరించాడన్నారు. మళ్లీ 2024 లో కొత్త ప్రభుత్వం వచ్చిందని ధరణిలో మార్పులు చేస్తున్నారని నమ్మించి మరో రూ.20 వేలు ఇస్తే అట్టి భూమిని ఆన్లైన్లో నమోదు చేస్తానని లేదంటే ఎప్పటికీ నీ భూమి ధరణిలో రాకుండా చేస్తానని కాశీరామ్ కనుకయ్యను బెదిరించడంతో మళ్ళీ రూ.10 వేలు తీసుకొని మోసం చేశాడు. కాషీరాం అనే వ్యక్తి మండలానికి చెందిన పలువురికి నకిలీ పాసుబుక్కులు తయారు చేసి ఇచ్చాడని, పలువురు రైతుల నుండీ భూములను ఆన్లైన్ చేయిస్తానని అక్రమంగా డబ్బులు తీసుకొని మోసాలకు పాల్పడుతున్నాడని సమాచారం రావడంతో కాషీరామ్ పై కేసు నమోదు చేసి విచారణ చేయగా అతని వద్ద మండలంలోని పలువురు రైతులకు చెందిన 10 పట్టాదారు పాస్ పుస్తకాలు, 6 టైటిల్ డీడీ బుక్కులు లభించడంతో పంజుల సమక్షంలో స్వాధీనం చేసుకున్నామన్నారు.మోసాలకు పాల్పడినట్లు నిర్ధారణ కావడంతో రిమాండ్ కు తరలించినట్లు సీఐ తెలిపారు. కాశీరాం వల్ల మోసపోయిన బాధితులు ఇంకా ఎవరైనా ఉంటే పోలీసులను సంప్రదించాలని, ఇలాంటి వ్యక్తులను ఎవరు నమ్మవద్దని సీఐ వెంకటేశ్వర్లు సూచించారు.

# ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

- ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు యూనిఫామ్లు పంపిణీ
- జమ్మికుంట జడ్పీటీసి డాక్టర్ శ్రీరామ్ శ్యామ్

**సూర్య, జమ్మికుంట రూరల్**



ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలలో ట్రైన్డ్ ఉపాధ్యాయులు విద్యార్థులకు విద్యాబోధన చేస్తున్నారని జమ్మికుంట జడ్పీటీసి డాక్టర్ శ్రీరామ్ అన్నారు. జమ్మికుంట మండలంలోని వావిలాల ప్రభుత్వ సెకండరీ పాఠశాలలో, కోరపల్లి సెకండరీ పాఠశాలలో విద్యార్థులకు నూతన పాఠశాల యూనిఫామ్ లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జమ్మికుంట జడ్పీటీసి సభ్యులు డాక్టర్ శ్రీరాం శ్యామ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యను గ్రామీణ ప్రాంతంలో బలోపేతం చేయడంలో అధిక నిధులు కేటాయిస్తుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ప్రైవేటు పాఠశాల కంటే దీటుగా ఎక్కువ మార్కులు సాధిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు అన్ని రంగాలలో ముందున్నారని వారు గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు అన్ని రకాల అర్హతలు ఉన్న ఉపాధ్యాయులు మాత్రమే బోధన చేస్తారని ఆయన తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య మెరుగుపరచాలని ఉపాధ్యాయులకు జడ్పీటీసి సూచించారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులే రేపటి దేశ ప్రగతికి సోపానాలుగా నిలిచే గొప్ప వ్యక్తులుగా మారతారని అన్నారు. తల్లిదండ్రులు కష్టపడి ప్రభుత్వ పాఠశాలకు పంపిస్తున్న వారి శ్రమను వృధా చేయద్దని వారు విద్యార్థులకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయవలసిన బాధ్యత తల్లిదండ్రులదని, ఆయా గ్రామ పుర ప్రముఖులదని వారు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బడిబాట కార్యక్రమం చేపట్టి ఎక్కువ మొత్తంలో విద్యార్థులను చేకూర్చే విధంగా ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు చొరవ తీసుకోవాలని ఆయన కోరారు. ప్రభుత్వ పాఠశాలలో అరకొర సమస్యలు ఉన్నాయని, సమస్యలను వెంటనే తీర్చవలసిన బాధ్యత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని ఆయన అన్నారు. ముఖ్యంగా అటెండర్లు, స్వావెంజర్లు లేకపోవడం మూలంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇబ్బంది పడుతున్నారని ఆయన తెలిపారు. పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులకు జడ్పీటీసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వావిలాల సెకండరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్, కోరపల్లి ప్రధానోపాధ్యాయులు సమ్మయ్య, వావిలాల ఎంపిటిసి మద్ది మల్లేశం, కోరపల్లి ఎంపీటీసీ మమత మోహన్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పుల్లూరి సదానందం, బిజెపి గ్రామ అధ్యక్షులు పొన్నం తిరుపతి, ప్రభుత్వ ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, చంద్ర కిరణ్, బాలమణి, జ్యోతి, ఉమా, శ్రీనివాస్, పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుంది

- హుజూరాబాద్ నియోజవర్గ ఇన్చార్జి వొడితల ప్రణవ్ బాబు

**సూర్య, జమ్మికుంట**



కష్టపడి పని చేస్తున్న ప్రతి కార్యకర్తను పార్టీ అధిష్టానం గుర్తిస్తుందని, కష్టానికి తగ్గ ప్రతిఫలం వస్తుందని చెప్పడానికి నిదర్శనం ఇటీవల యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్గా నియామకమైన సజ్జద్ మహమ్మద్ అని కాంగ్రెస్ కార్యకర్తలకు హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు తెలిపారు హుజురాబాద్ పార్టీ ఆఫీసులో ఇటీవల నూతనంగా హుజురాబాద్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్గా నియామకమైన మహమ్మద్ సజ్జును శాలువాతో సత్కరించాడు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని రానున్న రోజుల్లో ప్రతి కార్యకర్తకు స్థానిక సంస్థల్లో అవకాశాలు కల్పిస్తామని కార్యకర్తలు చేస్తున్న కష్టాన్ని అధిష్టానం చూస్తుందని తెలిపాడు. గత 20 సంవత్సరాలుగా పార్టీ కోసం పని చేస్తున్న మహమ్మద్ సజ్జును అందరూ ఆదర్శంగా తీసుకొని పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చాడు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి రంజాన్ యాట్ల అశోక్, పింగిలి రమేష్, దొడ్డే నవీన్, గోపాల్ రావు, శబ్బీర్ , యూత్ కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ దౌలత్, ఫర్వేజ్ , విష్ణుదాసు వంశీ , కల్లపల్లి వినోద్ , అష్రఫ్ అలీ, రాజ్ కుమార్ , సోహెల్, సల్లు బాబా మురళి తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ సి.నారాయణ రెడ్డి వర్ధంతి

**సూర్య, వేములవాడ టౌన్**



రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ నృత్యకళానికేతన్ సేవాసంస్థ, జిల్లా సాంస్కృతిక కళా సంస్థల సమాఖ్య వేములవాడ కార్యాలయంలో బుధవారం డాక్టర్ సి. నారాయణరెడ్డి వర్ధంతి కార్యక్రమాన్ని కళాకారులం దరూ ఘనంగా నివాళులర్పించి నిర్వహించారు.ముందుగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి,సినారె రాసిన సినీ గీతాలను, పాటలను ఆలపించారు. అనంతరం కళా సంస్థల వ్యవస్థాపక అధ్యక్షులు, కళాతపస్వీ యెల్ల పోశెట్టి మాట్లాడుతూ జ్ఞానపీఠ పురస్కార గ్రహీత, పద్మభూషణ్ డాక్టర్ సి. నారాయణ రెడ్డి మన మధ్య లేకపోయినా వారు రాసిన సినీ గీతాల పాటలను మనం వింటూనే ఉన్నామని గుర్తు చేశారు. అలాగే డాక్టర్ సి.నా.రె రాజ్యసభ నిధుల నుండి కళాకారుల కొరకు కళామందిరంతో పాటు సాహితీ సదనములు కూడా నిర్మించిన ఘనత వారికే దక్కిందని గుర్తు చేశారు.తదుపరి డాక్టర్ సి.నా.రె జన్మస్థలమైన హనుమాజీపేట గ్రామంలోని కవితాకర్పూర క్షేత్రంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమంలో యెల్ల పోశెట్టి,బొడ్డు రాములు, శ్రావణ పెళ్లి శ్రీనివాస్,వారాల దేవయ్య, మానువాద లక్ష్మీనారాయణ, కనపర్తి హనుమాండ్లు,గుమ్మడి రాజేశం గౌడ్,బొడ్డు నారాయణ, సోమినేని బాలు, చిలుముల రమేష్,మేకల కొమురయ్య,నాయిని సత్తిరెడ్డి, మామిండ్ల సత్తయ్య, పడిగెల స్వప్న,కోళ్ల లావణ్య,కోన రూప, పదేగల ప్రమీల,కల్లెద లక్ష్మి, కళ్యాణ భాగ్య,తదితర కళాకారులు పాల్గొన్నారు.

## కళాకారుడి కుటుంబానికి రూ.6850/- ఆర్థిక సహాయం అందజేత

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్పూర్ మండలానికి చెందిన కళాకారుడు చిప్పకుర్తి సత్యనారాయణ ( సత్యకళ ఆర్ట్స్) కుమారుడు రాజశేఖర్ కొద్ది రోజుల క్రితం మరణించగా వారికి పెద్దపల్లి జిల్లా తోటి కళాకారులు జమ చేసినటువంటి రూ.6850/-లను తోటి కళాకారుల సమక్షంలో ఆర్థిక సహాయం అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా ఆర్టిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కొత్తూరి మోహన్( మోహన్ ఆర్ట్స్), వర్కింగ్ ప్రెసిడెంట్ బాదే రాజలింగు( ఇందు ఆర్ట్స్), రాకం వేణు, తదితరులు పాల్గొన్నారు .

## విద్యార్థులకు ప్యాంట్లు పంపిణీ చేయాలి

-ఎంపీటీసీ ఫోరం అధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి

**సూర్య, చొప్పదండి**



ఆరు ఏడవ తరగతి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం నిక్కర్లకు బదులుగా ప్యాంట్లు పంపిణీ చేసి ఉంటే ఉపయోగకరంగా ఉండేదని ఎంపీటీసీ అధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి అన్నారు.మండలంలోని రాగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంపీటీసీ ఫోరం అధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఇప్పటికి అయినా ప్యాంట్లు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మొగిలి లచ్చయ్య, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ గసిగంటి అజిత, కర్ర వెంకటరామిరెడ్డి ఇతర ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## హుజురాబాద్లో బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం

**సూర్య, హుజూరాబాద్**



హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో బుధవారం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. బాల కార్మిక వ్యవస్థను నిర్మించాలని, పిల్లలను బడిలో పంపించాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో చందా గాంధీ, పాక సతీష్, సంధ్యల వెంకన్న, చందుపట్ల జనార్ధన్, రాళ్లపల్లి అమరేందర్, పసుల స్వామి, గదల జయరాజ్, ములుగు రమేష్, రామగిరి అంకుస్, ప్రతప రాజు, భద్రయ్య, ఎండి. ఫయాజ్ పాల్గొన్నారు.

## ట్రాక్టర్, బైక్ ఢీ కొని యువకుడి మృతి

**సూర్య, చొప్పదండి**

చొప్పదండి లో ట్రాక్టర్ బైక్ ఢీకొన్న ప్రమాదంలో బైక్ నడుపుతున్న మహారాష్ట్ర కు చెందిన సతీష్ మారుటి (25) అనే యువకుడు మృతి చెందాడు. ఎస్ ఐ ఉపేంద్ర చారి తెలిపిన వివరాల ప్రకారం బుధవారం రామడుగు నుండి చొప్పదండి వైపు ఏపీ 15 ఏటీ 8253 నంబర్ గల బైక్ పై వస్తున్న మహారాష్ట్ర కు చెందిన సతీష్ మారుట్టి ని చొప్పదండి నుండి రామడుగు వైపు వెళ్తున్న ఏ పి 36 ఎన్ 8576 నంబర్ గల ట్రాక్టర్ ఢీ కొట్టింది. ట్రాక్టర్ డ్రైవర్ అతి వేగం తో వచ్చి ఢీ కొట్టగా సతీష్ మారుతి అక్కడికి అక్కడే మృతి చెందాడు.మృతుడి అన్న అర్జున్ మారుటి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ తెలిపారు.

## విశ్వంలో కరాటేకు అత్యంత ఆదరణ

- కరాటే అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు, జాతీయ సంయుక్త కార్యదర్శి ఇప్ప శ్రీనివాస్

**సూర్య, వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ రాజన్నను బుధవారం కరాటే అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు, జాతీయ సంయుక్త కార్యదర్శి ఇప్ప శ్రీనివాస్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ క్రమంలో స్వామివారికి ఇష్టమైన కోడె మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనం అనంత రం నాగిరెడ్డి మండపంలో ఆలయ అర్చకులు వారికి వేదోక్త ఆశీర్వచనం చేసి లడ్డూప్రసాదం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియా తో మాట్లాడుతూ కరాటే క్రీడ దేశంలోనే అత్యంత ఆదరణ కలిగిన క్రీడ అని, కరాటే క్రీడ పట్టణాలకే పరిమితం కాకుండా మారుమూల గ్రామాల్లోకి కూడా తీసుకువెళ్ళేలా కృషి చేస్తామని తెలిపారు.అలాగే కరాటే క్రీడను ప్రభుత్వం గుర్తించే విధంగా కృషి చేసి కరాటే క్రీడాకారులకు, మాస్టర్లకు అండగా ఉంటామని ఆయన తెలిపారు.ఆయన వెంట కరాటే అసోసియేషన్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ ఎం ఎ. మన్నాన్ ఉన్నారు.

## ఆలయాల్లో ఆభరణాలు, నగదు చోరులను గుర్తించి శిక్షించాలి

**సూర్య, జూలపల్లి**

మండల కేంద్రంలోని శ్రీ వేణుగోపాలస్వామి ఆలయం, హనుమాన్ దేవాలయం, పెద్దమ్మ ఆలయం, తెలుకుంట లోని రామప్ప ఆలయం, పెద్దాపూర్ మల్లికార్జున ఆలయాల్లో గత సంవత్సరం క్రితం వరుస దొంగతనాలతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేసిన దొంగలను గుర్తించి కేసులు నమోదు చేసి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం జూలపల్లి ఎస్సై శ్రీధర్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు కొప్పుల మహేష్ మాట్లాడుతూ పలు ఆలయాల్లో భక్తులు కానుకలుగా సమర్పించిన ఆభరణాలతో పాటు హుండీలను పగలగొట్టి నగదును అపహరించిన విషయం గుర్తు చేస్తూ భవిష్యత్తులో ఆలయాల్లో చోరీ జరగకుండా చర్యలు చేపట్టాలని, నిఘా నేత్రాలు పనిచేయకపోవడం లేదని తెలిసి వరుస దొంగతనాలు చేశారని ఆరోపించారు.ఇప్పటికైనా ఆలయాల్లో వరుస చోరీలు చేసిన దొంగలను పట్టుకొని హిందూ ధర్మాన్ని కాపాడాలని కోరారు.ఈ కార్యక్రమంలో అర్చకులు రంగనాథ్,నిరంజన్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి బొజ్జ సంపత్,ఉపాధ్యక్షులు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి, రాజమల్లు,పొన్నం వెంకటేష్,ఓబీసీమోర్చా మండల అధ్యక్షుడు సంగెం వేణుగోపాల్,సీనియర్ నాయకులు దాడి రవి, గడ్డం మల్లారెడ్డి,నాడెం రాజయ్య,చొప్పరి నర్సయ్య,గనవేని చంద్రయ్య, అజయ్,కూసి భూమయ్య, చీదురు చెంద్రయ్య,కొమ్ము మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బాలుర వసతి గృహములో అడ్మిషన్లు ప్రారంభం

**సూర్య, కోనరావుపేట**



కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో ప్రభుత్వ షెడ్యూల్డ కులముల బాలుర వసతి గృహము ధర్మారం నందు 2024 - 2025 సంవత్సరం నకు గాను ప్రవేశమునకు దరఖాస్తులు చేసుకోవాలని వసతి గృహ సంక్షేమ అధికారి శ్రీనివాస్ ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ప్రవేశము కోరువారు వసతి గృహమునకు స్వగ్రామమునకు 5(ఐదు) కిలోమీటర్ల దూరము ఉండాలి. వసతిగృహములో ఉండి 3వ తరగతి నుండి 10 తరగతి వరకు చదుకోవచ్చును. దరఖాస్తు చేయు వారికి దరఖాస్తు ఫారము ఉచితంగా ఇవ్వబడును. పూర్తిచేసిన దరఖాస్తుతో పాటుగా 2024-2025 సంవత్సరం ఆదాయం ధృవీకరణ ఒరిజినల్ పత్రము, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, కులము, నివాసము ధృవీకరణ పత్రములు జిరాక్స్ కాపీలు విద్యార్థి యొక్క పాస్పోర్టు సైజు మూడు ఫోటోలు జతపర్చవలెను. షెడ్యూల్డ కులములకు చెందిన విద్యార్థులు ఉచిత విద్యసభ్యసించుటకు వారి ఉజ్వల భవిష్యత్తు కొరకు ప్రభుత్వ షెడ్యూల్ కులముల బాలుర వసతి గృహములో ప్రభుత్వం ఎనిమిది రకాల సదుపాయాలతో కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో నిర్వహించబడుచున్నవని తెలిపారు.

# ఆదర్శ పాఠశాలలో పాఠ్య పుస్తకాలు నోట్ బుక్స్ యూనిఫామ్స్ పంపిణీ

**- ఆర్మీలో ఎంపికైన ఇద్దరు విద్యార్థులకు సన్మానం......**

**- ప్రిన్సిపల్ బొంది రమేష్...**

**సూర్య గంభీరావుపేట**

గంభీరావుపేట మండలం దమ్మన్నపేట ఆదర్శ పాఠశాల /కళాశాల లో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు నోట్ బుక్స్ యూనిఫామ్స్ పంపిణీ చేయడం జరిగింది. అనంతరం బడిబాట స్టేట్ పోస్టర్ కరపత్రాలు ఆవిష్కరించారు.



ఆర్మీకి ఎంపికైన ఇద్దరు విద్యార్థులకు సన్మానం...

ఆదర్శ పాఠశాల/జూనియర్ కళాశాలలో ఇద్దరు పూర్వ విద్యార్థులు పాక రంజిత్, ఏ. కళ్యాణ్ లు ఇండియన్ ఆర్మీలో ఎంపిక కావడం పట్ల ప్రిన్సిపాల్ రమేష్ ఉపాధ్యాయులతో కలిసి ఘనంగా సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ, విద్యార్థుల అంకితభావం పట్టుదలతో ఇండియన్ ఆర్మీకి ఎంపిక కావడం గర్వకారనమని, లక్ష్యాల పట్ల నిబద్ధతకు నిదర్శనమని కొని యాడారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ కొత్తపల్లి లక్ష్మి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ సి.నారాయణరెడ్డి వర్ధంతి వేడుకలు

**సూర్య సిరిసిల్ల టౌన్**



రాజన్న సిరిసిల్ల జిల్లా సాహితీ సమితి ఆధ్వర్యంలో బహుముఖ ప్రజ్ఞాశాలి కవి రచయిత డాక్టర్ సి.నారాయణరెడ్డి వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.జిల్లా సాహితీ సమితి అధ్యక్షులు డాక్టర్ జనపాల శంకరయ్య అధ్యక్షతన ప్రధాన కార్యదర్శి వెంగళ లక్ష్మణ్ కార్య నిర్వహణలో జరిగిన సమావేశంలో డాక్టర్ సినారె వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సినారె చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు.ఈ సందర్భంగా డాక్టర్ జనపాల శంకరయ్య మాట్లాడుతూ బహుముఖ ప్రజ్ఞాశాలి, సాహితీవేత్త,మేరునగశిఖరం,మహాకవి డా.సినారే రచించిన విశ్వంభరతో జ్ఞానపీఠ పుస్కారాన్ని అధిష్టించిన తొలితెలంగాణీయుడని అన్నారు.దార్శనికుడిగా సాహితీవేత్తగా పేరు తెచ్చుకున్న మహనీయుడని అన్నారు.ఈ కార్యక్రమంలో జూకంటి జగన్నాథం,సహా అధ్యక్షులు కోడం నారాయణ,ఉపాధ్యక్షులు బూర దేవానందం,చిటికెన కిరణ్ కుమార్,సంగీతం సత్యనారాయణ,గుండెల్లి వంశీకృష్ణ,గణేష్, వేముల మార్కండేయులు,గజ్జెల్లి రామచంద్రం సబ్బని బాలయ్య పాల్గొన్నారు.

## బదిలీ పై వెళుతున్న అధికారికి ఆత్మీయ సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-3 ఏరియా ఇంజినీర్ గా విధులు నిర్వహిస్తున్న పాలపర్తి ఎలీషా కార్పొరేట్ స్టోర్స్ జీఎంగా పదోన్నతి పొంది బదిలీ పై వెళుతున్న సందర్భంగా బుధవారం జీఎం కార్యాల యంలో ఆత్మీయ వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. జీఎంగా పదోన్నతి పొందిన పాలపర్తి ఏలీషా ను ఆర్జీ - 3 ఏరియా జీఎం నరేంద్ర సుధాకర రావు, ఏపీఏ జీఎం కొప్పుల వెంకటేశ్వర్లు లతో పాటు ఇతర అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిఎంలు మాట్లాడుతూ సింగరేణి సంస్థలో వివిధ పదవుల్లో విధేయతతో, అంకిత భావంతో అందించిన సేవలు అందరికీ ఆదర్శమన్నారు. జీ.ఎం స్టోర్స్ గా పదోన్నతి పొందినందుకు గాను వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఏరియా ఇంజనీర్ సీతారామం, ప్రాజెక్టు అధికారులు నలజాల రాధాకృష్ణ, కుర్మా రాజేందర్, నూక రమేష్ ,ఫైనాన్స్ ఎజీఎం పోకూరి శ్రీనివాసులు, ఎస్వోటు. జీఎం లు గుంజపడుగు రఘుపతి, బి. సత్య నారాయణ, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ సి.హెచ్.వెంకట రమణ,ఐఈడీ డీజీఎం కాళెపు చంద్రశేఖర్, ఫారెస్ట్ డిజిఎం బానోత్ కర్ణ నాయక్, పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి, పర్యావరణ అధికారి పి.రాజారెడ్డి, ఏరియా సెక్యూరిటీ అధికారి ఇనుగాల లక్ష్మి నారాయణ, పర్చేజ్ అధికారి ఇ.నాగేశ్వర రావు లతో పాటు ఇతర గనుల,విభాగాల అధిపతులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాచకొండ రాజుకు శ్రీ మహానంది పురస్కారం

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలం గుండారం గ్రామానికి చెందిన రాచకొండ రాజు అనే మ్యారేజ్ బ్యూరోకు శ్రీ మహానంది పురస్కారం అవార్డు హైదరాబాదులోని రవీంద్రభారతిలో అందజేశారు. తెలంగాణ మ్యారేజ్ బ్యూరో మీడియేటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్ మరియు శివతేజ ఆధ్వర్యంలో అవార్డులను అందజేయడం జరిగింది. పెద్దపల్లి జిల్లా కమాన్పూర్ మండలం గుండారం గ్రామానికి చెందిన రాచకొండ రాజు సామాజిక సేవలో భాగంగా పేద జంటలకు వివాహాలు జరిపించడంలో కృషిచేసిన రాజుకు 2023- 2024 ఉత్తమ బ్యూరోగా ఎంపిక చేసి ఈ అవార్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, ముదిరాజ్ ఎంపీ ఆర్.కృష్ణయ్య, బీసీ కమిషన్ చైర్మన్ వకుళాభరణం, కృష్ణమోహన్ రావు, బల్లి లక్ష్మణ్ గౌడ్, దైవాజ్ఞ శర్మ, తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్‌ను కలిసిన అర్బన్ బ్యాంక్ నూతన పాలకవర్గం

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ నూతన పాలకవర్గం ఎమ్మెల్యే కేటీఆర్ ను హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిశారు.నూతనంగా ఎన్నికైన అర్బన్ బ్యాంక్ చైర్మన్ వైస్ చైర్మన్, పాలకవర్గ సభ్యులను కేటీఆర్ శాలువాలతో సన్మానించారు.సమన్వయంతో పనిచేసి బ్యాంకు ఆర్థిక అభివృద్ధి బాటలోకి తీసుకురావాలని అన్నారు.బ్యాంకు అభివృద్ధికి తన సంపూర్ణ సహకారం ఉంటుందని కేటీఆర్ అన్నారు.ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్యానెల్ విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.

## ఖరీదైన వైద్యం చేయించుకోలేక వ్యక్తి మృతి

**సూర్య కోనరావుపేట**



ఖరీదైన వైద్యం చేయించుకోలేని ఓ నిరుపేద యువకుడు పేరాలసిస్ బాధపడుతూ బుధవారం మృతి చెందాడు. కోనరావుపేట మండల కేంద్రానికి చెందిన దండు దేవరాజ్ (30) గతంలో ఉపాధి కోసం దుబాయ్ వెళ్లి అనారోగ్యానికి గురవడంతో నాలుగేళ్ల క్రితం ఇంటికీ తిరిగి వచ్చి ట్రీట్మెంట్ తీసుకుంటుండగానే రెండు కాళ్ళు చచ్చుబడి పోయాయి.ఉన్న ఆస్తులు అన్ని అమ్మి రూ.10 లక్షల పైనే ఖర్చు చేసి వైద్యం చేయించిన వ్యాధి నయం కాకపోవడంతో పాటు మెరుగైన వైద్యానికి డబ్బుల్లేక సరైన వైద్యం అందక దేవరాజు బుధవారం మృతి చెందాడు. ఇంటి పెద్దదిక్కు కోల్పోవడంతో కుటుంబం వీధిన పడింది.మృతునికి భార్య లావణ్య,కూతుళ్ళు ఋషిక, పవిత్రలు ఉన్నారు.బాధిత నిరుపేద కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

## పట్టుదలతో చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలి:జడ్పీ చైర్ పర్సన్ నేలకొండ అరుణ

**సూర్య సిరిసిల్ల టౌన్**



బడిబాట కార్యక్రమంలో బాగంగా నేడు నెహ్రు నగర్, గీత నగర్ జిల్లా పరిషత్ పాఠశాలలో జడ్పీ ఛైర్పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళా చక్రపాణి విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫామ్స్ పంపిణి చేశారు.ఈ సందర్బంగా జడ్పీ చైర్ పర్సన్ మాట్లాడుతూ గత ప్రభుత్వం విద్యకి పెద్దపీఠం చేశారన్నారు.అన్ని ప్రభుత్వ పాఠశాలలు మెరుగు అయ్యాయని,మన ఊరు మన బడి కార్యక్రమం ద్వారా సౌకర్యాలు సమకూర్చారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా విద్యకి ప్రాధాన్యత ఇస్తూ అన్ని వసతులు ఏర్పాటు చేయాలనీ ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఉండేలా చూడాలని కోరారు.ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు గురువులు బోధించే విద్యని శ్రద్ధగా పట్టుదలతో చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని తెలియజేసారు.తల్లిదండ్రులు ప్రయివేట్ పాఠశాలలకు మొగ్గు చూపకుండా ఎక్కువ ఫీజులు చెల్లించి ఇబ్బంది పడకుండా మన ప్రభుత్వ పాఠశాలలో పిల్లల్ని చేర్పించాలని ప్రయివేట్ పాఠశాలలు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలోనే మంచి విద్య నేర్పుతున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రమేష్,డిఆర్డిఏ శేషాద్రి,ఎంఈఓ రఘుపతి,అమ్మ ఆదర్శపాఠశాల కమిటీ చైర్మన్ రుక్మిణి,పాఠశాల ప్రదానోపాధ్యాయురాలు భాగ్య రేఖ,సెక్టరియల్ ఆఫీసర్ సతీష్ కుమార్,ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వైభవంగా మడలేశ్వరుని బోనాలు

**- హాజరైన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి**

**సూర్య, వీణవంక**



వీణవంక మండల కేంద్రంలోని రజక కులస్తుల ఆరాధ్య దైవమైన మడలేశ్వరుని బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం బోనాల ఉత్సవాలు ఊరేగింపు వైభవంగా జరిగాయి. ఈ ఉత్సవాలలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పాల్గొని ఊరేగింపుతో మడలేశ్వరుని దేవాలయం వద్దకు చేరుకుని రజకులతో ఆయన మడలేశ్వరునికి మొక్కులు తీర్చుకున్నారు. ఆ దేవుని ఆశీస్సులు అందరిపై ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రజక కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సంస్కారాలకు ఆర్థిక సాయం

**- మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్**

**సూర్య, వేములవాడ టౌన్**



సిరిసిల్ల,టెక్స్ టైల్ పార్కు, ఇందిరమ్మ కాలనీ,నిరుపేద కుటుంబానికి చెందిన బాణం లక్ష్మి గతరాత్రి అనా రోగ్యంతో తుదిశ్వాస విడిచింది. దహన సంస్కారాలకు కూడా డబ్బు లు లేని పరిస్థితి. నిరుపేద కుటుంబానికి ఏదైనా మానవతా దృక్పథంతో సాయం చేయండి అని ట్రస్టు, ఇతర గ్రూపులలో కొరగానే దాతలు స్పందించి దాదాపు 15వేల రూపాయలు విరాళాల రూపంలో అందించడంతో, ఉదయం లక్ష్మి దహన సంస్కారాల గురించి తక్షణ సాయంగా 5 వేల రూపాయలు ట్రస్టు సభ్యులు నక్క(కళా) అశోక్ సిరిసిల్ల టెక్స్ టైల్ పార్కుకు వెళ్లి వారి కుటుంబ సభ్యులకు అందజేయడంతోనే దహన సంస్కారాలు మొదలయ్యాయని, మళ్ళీ ఈరోజు సాయంత్రం మరొక 10వేల రూపాయలు లక్ష్మి భర్త బలరాం గారికి చెక్కు రూపంలో అందజేయడం జరిగిందని ట్రస్టు సభ్యులు తెలిపారు.ఈ సందర్భంగా ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ మాట్లాడుతూ దహన సంస్కారాల కూడా డబ్బులు లేని నిరుపేద కుటుంబం అని ట్రస్టు, ఇతర గ్రూపుల్లో పోస్ట్ చేయగా దాతలు స్పందించి మానవతా దృక్పథంతో విరాళాలు అందించారు. విరాళాలు అందించిన దాతలు అందరికీ పేరుపేరునా ట్రస్ట్ తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని, ఇంకా ఎవరైనా దాతలు విరాళాలు అందిస్తే వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరుగుతుందని, విరాళాలు అందించే దాతలు ట్రస్టు ఫోన్ పే/గూగుల్ పే నం. 89855 88060కు అందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్ తో పాటు పొలాస రాజేందర్ గొండ ప్రసాద్ పాల్గొన్నారు.

## మార్షల్ ఆర్ట్స్‌లో రాణించాలి

**- మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్**

**సూర్య, వేములవాడ టౌన్**



మార్షల్ ఆర్ట్స్ లో రాణిం చాలని వేములవాడ మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్ అన్నారు . మంగళవారం వేములవాడ పట్టణంలోని మహాలింగేశ్వర గార్డెన్ లో ఒకినావా స్పోర్ట్స్ కరాటే అకాడమీ అధ్వర్యంలో నిర్వహించిన కరాటే గ్రీటింగ్ టెస్టింగ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రతిభ చూపిన విద్యార్థులకు బెల్టులు ప్రదానం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం రాష్ట్రస్థాయి కరాటే పోటీలు నిర్వహిస్తున్నా తన వంతు సహాయ సహకారాలు అందిస్తున్నానని అన్నారు. ప్రతిభ కనబరిచి బెల్టులు సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రస్తుత సమాజంలో ప్రతీ ఒక్కరు ఆత్మరక్షణ కోసం కరాటే నేర్చుకోవాలని,బాలికలు తప్పనిసరి నేర్చుకోవాలన్నారు. మార్షల్ ఆర్ట్స్ తో ఆరోగ్యం, మానసిక ఉల్లాసం,చదువులో చురుకుగా రాణిస్తారని తెలిపారు.విద్యార్థులు రాష్ట్ర , జాతీయ , అంతర్జాతీయస్థాయిలో రాణించడం పట్ల మాస్టర్ అబ్దుల్ మన్నాన్ ను అభినందించారు . ఈ కార్యక్రమంలో కరాటే అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, కరాటే మాస్టర్ అబ్దుల్ మన్నాన్, కరాటే కోచర్ కనికరపు రాకేష్, బ్లాక్ బెల్ట్ గ్రహీతలు అప్సర్, ప్రతాప రిషిక్ తేజ, గుడిసె విజయ్ కుమార్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బీసీలు ఐక్యత,అవగాహన తోనే అన్ని రంగాల్లో రాణింపు

**- జడ్పీ చైర్పర్సన్ దావ వసంత - బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు భోగ శ్రావణి వెల్లడి**

**సూర్య,రాయికల్**

బీసీలు ఐక్యత,అవగాహన,సంఘటితంతోనే అన్ని రంగాల్లో రాణించ గలరని జగిత్యాల జిల్లా జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్,బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు భోగ శ్రావణి అన్నారు. రాయికల్ మండలంలోని ఇటిక్యాల గ్రామంలో బీసీ కులాల సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలో బీసీ కులాల నాయకులు,మహిళలు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు.ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జడ్పీ చైర్పర్సన్ దావ వసంత,బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు భోగ శ్రావణి పాల్గొని మాట్లాడుతూ బిసిలు రాజ్యాధికారం దిశగా పయనించాలంటే,ఐకమత్యంతో ఉండాలని, అలాగే అన్ని రంగాల్లో రాణించాలంటే బీసీలు అక్షరాస్యతలో ముందుండాలని,తమ పిల్లలను ఆడ,మగ భేదం లేకుండా ఉన్నత చదువులు చదివిపించి,వారు అన్ని రంగాల్లో రాణించే విధంగా కృషి చేయాలని వారు పేర్కొన్నారు.బీసీలు అగ్రవర్ణాలకు పట్టం కట్టడం కాదని, చట్టసభల్లో, వివిధ రంగాల్లో వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అనుకున్న లక్ష్యాలను సాధించాలని వారు పేర్కొన్నారు. మండలంలోని మొదటిసారిగా బీసీల ఐక్య



ఉద్యమాన్ని ప్రారంభించిన ఇటిక్యాల బీసీ సంఘం ఉద్యమాన్ని అందరూ ఆదర్శంగా తీసుకొని ఉద్యమాన్ని ఉధృతం చేయాలని వారు పిలుపునిచ్చారు.బీసీలు ఆర్థికంగా,సామాజికంగా ఎదిగినప్పుడే అన్ని రంగాల్లో రాణించ గలుగుతారని,అందరూ ఐకమత్యంతో ఉండి అనుకున్న లక్ష్యాలను సాధించాలని వారు అన్నారు.అనంతరం బిసి సంఘం జిల్లా నాయకులు,యాదవ సంఘం మండల అధ్యక్షుడు వాసరి రవి యాదవ్ మాట్లాడుతూ బీసీలు అన్ని రంగాల్లో రాణించక పోవడానికి కారణాలు అనైక్యత,అభద్రత భావం, అక్షరాస్యత లేకపోవడం కారణాలని,వీటిని విడనాడినప్పుడే బీసీలు అన్ని రంగాల్లో రాణించగలుగుతారని ఆయన అన్నారు.బీసీలు అన్ని రంగాల్లో రాణించడానికి తమ పిల్లలను అక్షరాశుల తీర్చిదిద్దాలని చట్టపరంగా వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు.అనంతరం బీసీలంతా ఐక్యమత్యంతో ఉండి అనుకున్న లక్ష్యాలను సాధించే దిశ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ప్రతిజ్ఞ బునారు.కార్యక్రమానికి ముందు 22 కులాలకు చెందిన బిసి నాయకులు మహిళలు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇటిక్యాల్ మాజీ సర్పంచ్ శామల్ల లావణ్య వేణు,బీసీ ఐక్యత సంఘం అధ్యక్షులు రొట్టె శ్రీధర్, ఉపాధ్యక్షులు భూషణ వేణి శ్రీనివాస్ యాదవ్, సింగని నవీన్,ప్రధాన కార్యదర్శిగా కనపర్తి శ్రీనివాస్,కోశాధికారి అంజయ్య,శ్రీనివాస్,చంద్రశేఖర్ యాదవ్,సత్యం గౌడ్,వి.ఎస్.ఎస్.చైర్మన్ నేతుల రాజేందర్ యాదవ్,బీసీ ఐక్యత సంఘం సీనియర్ నాయకులు నారాయణ గౌడ్,సాయ గౌడ్, రాజేందర్ గౌడ్,కోల శ్రీనివాస్, ఎన్నారై ఉట్నూరి రవి,కదార్ల చంద్రశేఖర్,రాయికల్ మండల ముదిరాజ్ సంఘం ప్రధాన కార్యదర్శి అన్నవేని వేణు,కార్యవర్గ సభ్యులు మల్యాల చంద్రయ్య,హనుమాన్లు,రాపర్తి హనుమాన్లు,వెంకటి,గౌరవ సలహాదారులు,మహిళలు, వివిధ కుల సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని పెద్దపల్లి జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మొహ మ్మద్ మేరాజ్ మహ్మూద్ అన్నారు పాఠశాలలు పునఃప్రారంభం సంద`ర్భంగా, పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పెద్దపల్లిలో గల తెలంగాణా మైనారిటీస్ గురుకుల బాలికల పాఠశాలని బుధవారం సందర్శించి పాఠశాలకు విచ్చేసిన విద్యార్థులకు ఆహ్వానం పలికారు. పాఠశాల పరిసరాలను, వంట గదిని పరిశీలించి, విద్యార్థులకు మంచి విద్యతో పాటు నాణ్యమైన భోజనం అందించాలని, ఏదైనా సమస్య ఉంటె తన దృష్టికి తీసుకురావాలని పాఠశాల ప్రిన్సిపాల్, వార్డెన్ కు సూచించారు.విద్యార్థులతో ముచ్చటిస్తూ, ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలనువినియోగించుకొని, మంచి విద్య, ఆహారపు, ఆరోగ్య అలవాట్లను సమకూర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం సెంటినరీ కాలనీ లోని కమ్యూనిటీ హాల్ లో కలవచర్ల ప్రభుత్వ పాఠశాల 2007-2008 బ్యాచ్ కి చెందిన పదో తరగతి విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. అందరూ ఒక చోట చేరి తమ బాల్య జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ చాలా ఆనందంగా కార్యక్రమం కొనసాగింది. ఈ కార్యక్రమంలో తమ గురువులను సన్మానించుకోవడం జరిగింది. అనంతరం ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ బాల్యము, స్కూల్ విద్యా అనేది భవిష్యత్ కి మాట వేయడానికి పునాదిగా ఉంటుందని మీరందరూ ఒక చోట చేరి మీ యొక్క స్నేహ బంధాన్ని చూస్తుంటే చాలా ఆనందంగా ఉంది అలాగే భవిష్యత్తులో కూడా ఒకరికొకరికి సహాయం చేసుకుంటూ ఆనందంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్వచెర్ల మాజీ సర్పంచ్ గంట పద్మవెంకటరమణ రెడ్డి మరియు ఉపాధ్యాయులు రాజేశ్వరరావు, రవీందర్ రెడ్డి, సత్యవతి మేడం లక్ష్మణ్, రమేష్, కుమార్ తో పాటు పింగిలి శ్రావణ్, బూస అజయ్, మెట్టు సతీష్, అనవేణ రమేష్, చెలుపురి వెంకటేష్, బర్ల సంధ్య, కొట్టే షామిలి, గడ్డం మనీషా, బొమ్మనవేని స్వప్న, విద్యార్థుల కుటుంబ సభ్యులతో పాల్గొన్నారు.



## ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్పుర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతన విద్యా సంవత్సరానికి స్వాగతం పలుకుతూ విద్యార్థిని, విద్యార్థులను ఉపాధ్యాయులు పుష్పాలతో ఆహ్వానించడం జరిగింది. అదే విధంగా ఇదివరకు పెద్దపల్లి జిల్లా విద్యా శాఖాధికారి కార్యాలయం లో సమగ్ర శిక్ష సెక్టోరల్ అధికారి గా పనిచేసిన ఇల్లందుల విజయ్ కుమార్, నూతనంగా జిల్లా పరిషత్ కమాన్పూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా మరియు స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులుగా పదవి బాధ్యతలు స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులందరూ వారిని ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు. అలాగే విద్యా సంవత్సరం ప్రారంభం అయినందున విద్యార్థినీ, విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు మరియు ఏకరూప వస్త్రాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఐ.విజయ్ కుమార్ , సీనియర్ ఉపాధ్యాయులు సరళ, ఏఎంఓ పీఎం షేక్, జిసిడివో కవిత , ప్లానింగ్ కోఆర్డినేటర్ మల్లేశం గౌడ్, అజీముద్దీన్ మరియు ఉపాధ్యాయినీ , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## అనంత పద్మనాభ స్వామి కళ్యాణంలో పాల్గొన్న సురభి నవీన్ కుమార్

**సూర్య -కోరుట్ల**

కోరుట్ల మండలం ఐలాపూర్ గ్రామంలోని అనంతపద్మనాభ స్వామి దేవాలయంలో, శ్రీదేవి భూదేవి సమేత అనంతపద్మనాభ స్వామి వారి కళ్యాణం సందర్భంగా అమ్మవార్లను స్వామిని బుధవారంబీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ దర్శించుకుని స్వామి వార్లకు ప్రత్యేక పూజలను నిర్వహించారు. వారితోపాటు గౌడ సంగం ఐలపూర్ మండల అధ్యక్షులు బొల్లపెల్లి శ్రీనివాస్ గౌడ్,గోపి,తిరుపతి,రాజశేఖర్,లింగారెడ్డి, భార్గవ్,బీజేపీ జగిత్యాల జిల్లా అధికార ప్రతినిధి పీసరి నర్సయ్య,కోరుట్ల పట్టణ అధ్యక్షులు కలాల సాయిచంద్ జగిత్యాల జిల్లా కార్యదర్శి సాడిగె మహేష్,కోరుట్ల పట్టణ ప్రధాన కార్యదర్శి మర్రిపెల్లి నవీన్,రాహుల్, మరియు బీజేపీ,నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## మహిళలకు సంక్షేమ పథకాలు అందించడంలో ప్రభుత్వం విఫలం

**సూర్య,రాయికల్**

తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు సంక్షేమ పథకాలు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి జోగిని పెల్లి తిరుపతి గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం హయాంలో మహిళల సంక్షేమం కోసం కల్యాణ లక్ష్మి,కేసీఆర్ కిట్టు వంటి పథకాలను అమలు చేసేదని,కానీ కాంగ్రెస్ ప్రభుత్వం నెలలు గడుస్తున్న మహిళలకు సంక్షేమ పథకాలు అందజేయడంలో నిర్లక్ష్యం వహిస్తుందని ఆయన అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కల్యాణ లక్ష్మి,గర్భిణీ స్త్రీలకు న్యూట్రిషన్ కిట్లను వెంటనే సరఫరా చేయాలని,లేనియెడల ఆందోళన చేపడుతామని ఆయన హెచ్చరించారు.ఈ సమావేశంలో అల్లిపూర్ సింగిల్ విండో చైర్మన్ రాజలింగం,శ్రీనివాస్ గౌడ్,రవి,గంగారెడ్డి, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



## ఇంటి నిర్మాణంలో ప్రభుత్వ నిబంధనలను పాటించాలి

**-మున్సిపల్ కమిషనర్ తిరుపతి**

**సూర్య- కోరుట్ల**

కోరుట్ల పట్టణంలో నూతనంగా నిర్మించే ఇంటి నిర్మాణాలలో ప్రభుత్వ నిబంధనలను తప్పకుండా పాటించాలని మున్సిపల్ కమిషనర్ బి తిరుపతి పట్టణ ప్రజలను కోరారు. బుధవారం కోరుట్ల పట్టణంలోని సర్వేనెంబర్ 537లో కాలువను ఆనుకొని మున్సిపల్ అనుమతి లేకుండా కాంపౌండ్ వాల్ నిర్మాణం అనుమతి లేకుండా చేపట్టగా దానిని కూల్చివేశారు .ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పట్టణంలో అనుమతి లేకుండా ఎలాంటి నిర్మాణాలు చేపట్టవద్దని ప్రజలను కోరారు. ప్రభుత్వా అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలు చేపట్టినట్లయితే మునిసిపల్ చట్ట ప్రకారం వాటిని తొలగిస్తామన్నారు. ఇంటి నిర్మాణాలలో ప్రతి ఒక్కరూ ప్రభుత్వా నిబంధనలను పాటించాలని ఆయన ప్రజలను కోరారు .ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది ,టౌన్ ప్లానింగ్ అధికారులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలను తీర్చిదిద్దాలి

**-రామగిరి ఎంపిపి ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్**

**సూర్య, సెంటినరీ కాలనీ**

కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలను తీర్చిదిద్దాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని అని ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్ అన్నారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా రామగిరి మండల ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్ రత్నాపూర్ గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్వహించిన వెల్కమ్ బ్యాక్ టు స్కూల్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా గవర్నమెంట్ పాఠశాల లో ప్రభుత్వం అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తుందని, ఉచిత యూనిఫామ్ లు, పుస్తకాలు, మధ్యాహ్న భోజనం అందించడం జరుగుతుందన్నారు. అనుభవజ్ఞులైన అంకితభావం కలిగిన ఉన్నత నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులతో విద్యాబోధన జరుగుతుందని.అన్నారు. కావున గ్రామస్తులు అందరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాల్సిందిగా పిలుపునివ్వడం జరిగింది. నూతనంగా పాఠశాలలో 15 మంది పిల్లలను వివిధ తరగతులలో అడ్మిషన్ చేయించి, పిల్లలందరికీ ఉచిత యూనిఫామ్ లు, నోట్ బుక్స్, పాఠ్యపుస్తకాలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ మూల సమ్మిరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేగోళపు సదానందం గౌడ్, పాఠశాల చైర్మన్ మన్నాల స్రవంతి, గ్రామ కార్యదర్శి పెండ్లి రమ్య, తదితరులు పాల్గొనడం జరిగింది.

